# షైన్ జూనియర్ కళాశాలల ప్రభంజనం

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన వైనం




**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎం.పీ.సీ, బైపీసీలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేసి షైన్ జూనియర్ కళాశాలల తన ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా ఆ సంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్, డైరెక్టర్ మూగుల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జే.శ్రీనివాస్, ఐఐటీ కో.ఆర్డినేటర్ మూగుల రమేష్‌యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుంచి ఇంటర్‌మీడియట్ విద్యలో అత్యుత్తమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

2లో..



వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 23, ఏప్రిల్ 2025 16 పేజీలు


# భూ భారతి చట్టంతో రైతుకు మేలు

### ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు

16వ పేజీలో



**మంగపేట ఏప్రిల్ 22, ప్రభాత వార్త:** సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాంరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కగత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని..




2లో..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త:** గత వారం రోజులుగా సంచలనం రేపిన చేయూత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు చిడెం సాయి ప్రకాశ్ మిస్సింగ్ కేసు తెరపడింది. మిస్సింగ్ మిస్టరీ వీడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి పిన్ని చిడెం నిర్మల అనారోగ్యం గురయ్యాను హాస్పిటల్ కు తీసుకెళ్ళమని చెప్పడంతో ఈనెల పదిహేనవ తేదీ సాయంత్రం వెంకటాపురం గ్రామంలోని తన ఇంటి నుండి కార్ లో తీసుకెళ్ళి హన్మకొండలోని మ్యాక్స్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆసుపత్రి నుంచి బయలు దేరిన సాయి ప్రకాశ్ రెండు రోజులు అయినా ఇంటికి రాకపోవడంతో వరంగల్ లోని పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



హతడు చిడేం సాయి ప్రకాష్

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని...

సుఫారీ గ్యాంగ్ తో హత్య చేపించిన కానిస్టేబుల్ శ్రీనివాస్..

పక్కా ప్లాన్ తో చిడెం సాయి ప్రకాష్ హత్య..

చిట్టెం నిర్మల, భాషబోయిన శ్రీనివాస్‌ల కామానికి యువకుడు బలి...

హత్య చేసి బావి లోశవాన్ని పడేసిన సుపారి గ్యాంగ్..

సంచలన విషయాలు వెల్లడించిన వరంగల్ సిటి కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త: గత వారం రోజులుగా సంచలనం రేపిన చేయూత స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు చిడెం సాయి ప్రకాశ్ మిస్సింగ్ కేసు తెరపడింది. మిస్సింగ్ మిస్టరీ వీడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి పిన్ని చిడెం నిర్మల అనారోగ్యం గురయ్యాను హాస్పిటల్ కు తీసుకెళ్ళమని చెప్పడంతో ఈనెల పదిహేనవ తేదీ సాయంత్రం వెంకటాపురం గ్రామంలోని తన ఇంటి నుండి కార్ లో తీసుకెళ్ళి హన్మకొండలోని మ్యాక్స్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆసుపత్రి నుంచి బయలు దేరిన సాయి ప్రకాశ్ రెండు రోజులు అయినా ఇంటికి రాకపోవడంతో వరంగల్ లోని పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ సిటి కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రెస్ మీట్ లో వెల్లడించిన వివరాల ప్రకారం మృతుడు చిడెం సాయి ప్రకాష్ పదిహేనవ తేదీ సాయంత్రం హాస్పిటల్ నుండి 10.30 గంటలకు తన కార్ లో వెళ్తూ ఉండగా వెనకనే ఒక ఆటో అనుసరించినట్టు సీసీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి నట్టు తెలిపారు. నయీమ్ నగర్ దగ్గర ఆటోతో కార్ ని అడ్డగించి సాయి ప్రకాష్ పై దాడి చేసి అదే కార్ లో హంతకులు అందరూ వెళ్లినట్టు సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. హసంపర్తి సమీపంలో హుస్నాబాద్ దగ్గర చున్నీతో గొంతు నొక్కి చంపి వ్యవసాయ బావిలో పడేసినారని వివరించారు.హాస్పిటల్ నుండి సాయి ప్రకాష్ వెళ్లి పోతున్న సమయంలో ప్రధాన నిందితుడు కానిస్టేబుల్ బాసబోయిన శ్రీనివాస్ కు చరవాణి ద్వారా నిర్మల తెలపడంతో దుండగులు ప్రకాష్ ని అనుసరించారని సీపీ తెలియజేసారు. వెంకటాపురంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ పని చేస్తున్న పోలీస్ స్టేషన్ కి భూ వివాదం కేసులో చిడెం నిర్మల తన భర్త తో ఫిర్యాదు చేసిన సమయంలోనే కానిస్టేబుల్ శ్రీనివాస్ తో పరిచయం ఏర్పడి ఆ పరిచయం అక్రమ సంబంధంగా మారింది. ఈ అక్రమ సంబంధం విషయం భర్త కు తెలిసి తన దగ్గర బంధువు వరుసకు కొడుకు అయిన చిడెం సాయి ప్రకాష్ చెప్పినాడు. దీనితో సాయి ప్రకాష్ తన పిన్ని అయిన నిర్మలకు బుద్ధి చెప్పి, కానిస్టేబుల్ శ్రీనివాస్ పైన నిర్మల భర్త చేత ఎస్పీ కి ఫిర్యాదు చేసినాడు. ఉన్నతాధికారులు స్పందించి నిందితుడు శ్రీనివాస్ ని సస్పెండ్ చేసినారు. సస్పెన్షన్ అనంతరం ములుగు లోని వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఉన్నాడు. తమ ఇద్దరి అక్రమ సంబంధానికి అడ్డుగా వచ్చి, సస్పెండ్ కు కారణం అయిన చిడెం సాయి ప్రకాష్ పైన నిందితులు ఇద్దరు పగ పెంచుకున్నారు. అవకాశం కోసం ఎదురు చూసి పథకం ప్రకారమే అనారోగ్యం నాటకం ఆడి హత్య చేపించారని సీపీ తెలియజేసారు. హత్య చేసిన అనంతరం వ్యవసాయ బావిలో పడేసి మృతుడి గ్లాంజా కార్ ని వరంగల్ లోని చింత కుంట డంపింగ్ యార్డ్ లో వదిలేసారని అన్నారు. స్థానికులు బావిలో నుండి శవాన్ని తీసి సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వారికి సమాచారం ఇచ్చినప్పటికి సంబంధికులు ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులు శవాన్ని పూడ్చి నట్టు సీపీ వివరించారు. ఈ ఘటనలో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినారు. వారిలో 1.ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా,2. దేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, 3. ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, 4.సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, 5. రాజు, హన్మకొండ, 6.చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు.



హతుడు చి డేం సాయి ప్రకాష్



నిందితుడు కానిస్టేబుల్ శ్రీనివాస్

# కోడలు పై కన్నేసి....

కన్న కొడుకుని కడ తేర్చిన కసాయి తండ్రి

రోకలి బండ తో మోది హత్య

పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన నిందితుడు






రేగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : కొడుకు భార్యపై కన్నేసి కన్న కొడుకుని కడ తెరిచిన కసాయి తండ్రి. కనికరం లేకుండా రోకలి బండతో మోది కన్న కొడుకును హత్య చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాళాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కసం ఓదేలు (35) 108 వాహనంలో డ్రైవర్ గా పని చేస్తున్నారు. ఓదేలుకు పరకాల మండలానికి చెందిన దేవితో గత 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. కాగా ఓదేలు తండ్రి ముండయ్య గత కొన్ని రోజులుగా కోడలితో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. గతంలో ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయినప్పటికీ తండ్రి ముండయ్య ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఇదే విషయంలో తండ్రి కొడుకులకు తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ క్రమంలో 21తేది సోమవారం రోజున ఓదేలు దేవిది పెళ్లిరోజు కావడంతో వేడుకలు జరుపుకుంటుండగా మద్యం మత్తులో ముండయ్య కొడుకుతో గొడవపడ్డాడు. ఇంటి పక్కనే ఉన్న కురుమ లక్ష్మీ మ్మనారాయణ ఇద్దరిని పిలిచి సముదాయించి పంపించాడు. ఈ విషయాలు అన్ని మనసులో పెట్టుకొని కొడుకుని ఎలాగైనా హతమార్చి కోడల్ని దక్కించుకోవాలని ముండయ్య పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున వరండాలో పరుపుపై పడుకొని ఓదేలు నిద్రిస్తుండగా కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లడాన్ని గమనించి ఇదే అదునుగా భావించి కొడుకు తలపై రోకలి బండతో మోదీ అక్కడి నుండి పరారై రేగొండ పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. రోకలి బండతో తలపై కొట్టగా తీవ్ర రక్తస్రావాలకు జరిగి ఓదేలు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ సందీప్ కుమార్ తెలిపారు.

# ఫైన్ జూనియర్ కళాశాలల ప్రభంజనం

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఫైనం




హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎం.పీ.సీ, బైపీసీలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేసి ఫైన్ జూనియర్ కళాశాల తన ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా ఆ సంస్థల ఛైర్మన్ మూగుల కుమార్‌యాదవ్, డైరెక్టర్ మూగుల రమ, ఫైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె.శ్రీనివాస్, ఐఐటీ కో.ఆర్డినేటర్ మూగుల రమేష్‌యాదవ్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఫైన్ విద్యాసంస్థలు మొదటి నుంచి ఇంటర్‌మీడియట్ విద్యలో అత్యుత్తమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో నుంచి వచ్చిన విద్యార్థులను సైతం అకామిక్ ప్రోగ్రామింగ్, ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారు చేసి రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎం.దీక్షిత -468, కే.యశస్వినికుమారి -467, కే.నిశాంత్ -467, అదేవిధంగా 11 మంది విద్యార్థులకు 466 మార్కులు, 23మంది విద్యార్థులకు 465 మార్కులు, బైపీసీ మొదటి సంవత్సరంలో అకిబ్ అలీ 437, సీహెచ్ కీర్తన 436, సీహెచ్ అజిత్‌రెడ్డి 435, ఎండీ సాదుద్దీన్ 435, రెండవ సంవత్సరంలో ఎంపీసీలో డీ.అనువర్షిని -435, ఎండీ సాదుద్దీన్ 435, రెండవ సంవత్సరంలో ఎంపీసీలో అనువర్షిని 992, జీ.వికాస్ 991, భార్గవి వీరారెడ్డి 991, ఎం.వరుణ్ సందేశ్ 991, బైపీసీలో డీ.ఇందు 991, కే.సహస్ర 991, వెంకట శివాణి 989, ఎం.రమ్య 989, టీ.హాసిని 987 సాధించిన విద్యార్థులను అభినందించారు. వీరితో పాటుగా రెండవ సంవత్సరంలో ఎంపీసీలో 970 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు, బైపీసీలో 960 మందికి పైగా 31 మంది విద్యార్థులు, అదేవిధంగా మొదటి సంవత్సరం ఎంపీసీలో 460కు పైగా మార్కులు సాధించిన 67 మందికి, బైపీసీలో 10 మంది విద్యార్థులు 430కు పైగా మార్కులు సాధించడం హర్షణీయమన్నారు. అభినందించిన వారిలో ఫైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటీ కో.ఆర్డినేటర్ రమేష్‌యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్ మారబోయిన రాజుగౌడ్, కే.శ్రీనివాసన్, సంధ్య, ప్రశాంత్, అధ్యాపక బృంద, విద్యార్థులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు అమెండ్మెంట్ రద్దు ర్యాలీకి సహకరించిన వారికి కృతజ్ఞతలు

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: వక్ఫ్‌బోర్డు అమెండ్మెంట్ బిల్లు రద్దు కోరుతూ సోమవారం జరిగిన భారీ ర్యాలీకి సహకరించిన అన్ని పార్టీల నాయకులకు, వివిధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని జెఏసి జిల్లా కన్వీనర్ మహ్మద్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ర్యాలీకి మద్దతు తెలిపిన ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, మాలోతు కవిత, శంకర్‌నాయక్, సత్యవతిరాథోడ్, సాదుల శ్రీనివాస్, విజయసారథి, దోలి సత్యనారాయణ, పీరయ్య, పిల్లి సుధాకర్‌లతో పాటు కుల సంఘాల నాయకులు, ముస్లిం పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సమాజంలో ప్రతి వర్గం హక్కులను కాపాడే దిశగా ఈ ఉద్యమం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఫరీద్, ఖలీల్, ముఫ్తి అలంగీర్ సాబ్, హాఫీజ్ హమీద్, రిజ్వి, ఇస్మాయిల్, అసద్, మహబూబ్‌పాషా, వాహెద్, రియాజ్, అమీర్‌ఖాన్, నాసర్, రహీం, అప్సర్, బాబు, జాకీర్, అలీ, చాంద్, జమీల్, అలీం, ఇమామ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం భూమిని పరిరక్షించుకుందాం

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాం**

*ప్రభాతవార్త సుబేదారి:*

భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించకుండా ఉందాం, అందుకోసం చెట్లను నాటండి అని కోరారు. భూమి పరిరక్షణ పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. జీవి మనుగడకు భూమి, గాలి, నీరు ఎంతో అవసరం, ఇవి లోపించినపుడు జీవితం అస్తవ్యస్తమవుతుంది అని తెలిపారు. రోజురోజుకూ భూగోళంపై హరితధనం తగ్గిపోవడం, కొన్ని రకాల జీవరాశులు నశించి పోవడం వల్ల భూతాపం పెరుగుతూ వస్తుంది. భూతాపం పెరగడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని జీవరాశి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది అని తెలిపారు. చెట్లను నాటడం, ప్లాస్టిక్ వాడకపోవడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని నీటి వృధాను అరికట్టడం ద్వారా కొంతమేరకైనా భూమిని రక్షి ంచుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తులు, ఉమ్మడి జిల్లాల న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శులు ఏ. ప్రదీప్, క్షమా దేశ్ పాండే, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస. సుధీర్, పులి. సత్యనారాయణ మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 27న మహా కుంభమేళ జాతర ఉంటుంది

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో సిల్వర్ జూబ్లీ వేడుకలకు మండల కేంద్రంలో కెసిఆర్ పిలుపుమేరకు ఏర్పాటు చేసిన రాష్ట్ర మహాసభలకు వివిధ జిల్లాల నుండి టిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు 10 లక్షల మంది హాజరవుతారని మాజీ



మంత్రివర్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై మాట్లాడారు అనంతరం మాజీ హోం శాఖ మంత్రి మహామ్మద్ అలీ సభా వేదికను పరిశీలించి మాట్లాడారు ఎల్కతుర్తిలో 25 సంవత్సరాల పండుగను ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎల్కతుర్తిలో సభా వేదికను ఏర్పాటు చేసుకోవడం నలుమూలల నుండి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉంటుందని వివిధ జిల్లాల నుండి నుండి వచ్చే కార్యకర్తలకు మంచినీటి సౌకర్యం తో పాటు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాం ఉంచామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొల్ల మహేందర్ సంకీర్తన ప్రహల్లాద రావు. హుజురాబాద్ మాజీ మార్కెట్ నెంబర్ మహేందర్ గుండేటి సతీష్ ఇంద్రనగర్ టిఆర్ఎస్ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఎల్కతుర్తి మోడల్ పాఠశాలలో సంవత్సర వేడుకలు....

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండలంలోని ఇంద్రనగర్ ప్రాంతంలో ఉన్నటువంటి తెలంగాణ మోడల్ పాఠశాలలో మంగళవారం రోజున పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో అనివర్సరీ డే ఘనంగా నిర్వహించారు విద్యార్థినీలు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అధ్యాపకులను పేరెంట్స్ ని వివిధ నృత్యాలు చేస్తూ ఆకర్షించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ . మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అనివర్సరీ డే జరుపుకోవడం ఆనవైదిగా వస్తుందని వారి యొక్క నృత్యాలు చేయడం చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు అదేవిధంగా ఇంటర్మీడియట్లో ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ లో అత్యుత్తమ మార్కులు సాధించన జి కీర్తన బై పి సి లో 1000/955 మార్కులు రాగ. మోడల్ పాఠశాలకు తెచ్చిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరఫున కృతజ్ఞతలు తెలిపారు




## సభ స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఈనెల 27న జరగనున్న రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ పిలుపు మేరకు సిల్వర్ జూబ్లీ వేడుకలను మండల కేంద్రంలోని చింతలపల్లి



దగ్గర సభ స్థలాన్ని పరిశీలించి మాజీమంత్రి ఈ సందర్భంగా మాట్లాడారు రాష్ట్ర మొత్తం నలుమూలల నుండి పది లక్షల పైగా కార్యకర్తలు వస్తున్నట్లు వారితోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు వారికోసం వాటర్ బాటిల్లు . మజ్జిగ పాకెట్లను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజి వైస్ ఎంపీపీ తంగడ నగేష్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ హుజురాబాద్ మార్కెట్ కమిటీ సభ్యులు తంగేడ మహేందర్ దుగ్యానీ సమ్మయ్య. జిల్లా నాయకులు హింగే .భాస్కర్ మండల నాయకులు సుర సాంబరాజు మొదలగువారు పాల్గొన్నారు...

## సమిష్టి కృషితో సంస్థ అభివృద్ధి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ రాజు

*పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)*

సమిష్టి కృషితోనే ఆర్టీసీ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందులో డ్రైవర్లు ,కండక్టర్లు కీలకంగా వివరించాలని ఆర్టీసీ కరీంనగర్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ రాజు సూచించారు. మంగళవారం పరకాల ఆర్టీసీ డిపోలో నిర్వహించిన సమావేశంలో పలువురు ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో కండక్టర్లు డ్రైవర్ల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరించడం వల్ల అధిక ఆదాయం పొందడం సాధ్యమవుతుందని అన్నారు. ఆర్టీసీ అంటేనే ప్రజల్లో సురక్షి తమైన ప్రయాణం అనే నమ్మకం అని అన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎల్ గోవర్ధన్ నాయక్, కార్యదర్శి ఈ.ఆర్ ప్రసాద్, చీఫ్ అడ్వైజర్ సూరయ్య, కోశాధికారి ఎం సునీత లు ఈడి. ఆర్ఎం, డిప్యూటీ ఆర్ ఎం లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్ఎం , డిప్యూటీ ఆర్ఎం, డిపో మేనేజర్ రవిచంద్ర , ఎం. ఎఫ్ రాజశ్రీ, ఎస్టిఐ కృష్ణకుమారి, కరీంనగర్ జోన్ అధికారులు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## స్టేట్ 4వ ర్యాంక్ సాధించిన గాయత్రి



*నడికూడ, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :*


ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో నడికుడ మండల కేంద్రానికి చెందిన లో లోకటి గాయత్రి 470 మార్కులకు 465 మార్కులతో స్టేట్ 4 వ ర్యాంక్ లో నిలిచింది. నడికుడ గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి తండ్రి లోకటి నగేష్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ కళాశాల బాలికల ప్రతిభ

*ఐనవోలు,ప్రభాతవా*

ఇంటర్మీడియట్ ఫలితాలలో ఐన వోలు కస్తూర్బా గాంధీ బాలికల



కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటినట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ సునీత మంగళవారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి నుండి సిహెచ్.అశ్విని 431/440, ఎంపీసీ కోర్సులో ఆర్. మోక్ష శ్రీ 462/470, ద్వితీయ సంవత్సరం బైపిసి కోర్సులో ఎస్.నర్మదా 984/1000, ఎంపీసీ కోర్సులో ఏం అక్షయ 933/1000 మార్కులు సాధించి అత్యంత ప్రతిభను కనబ రిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కన బరిచిన విద్యార్థులను కళాశాల స్పె షల్ ఆఫీసర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కేయూ పార్ట్ టైం అధ్యాపకులు పరిపాలన భవనం ముందు వరుసగా రెండవ రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ 15 నుండి 20సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో తక్కువ వేతనాలకు పని చేస్తూ శ్రమదోపిడికి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైం స్కేల్ తో ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 21 ని వెనుకకు తీసుకొని అధ్యాపక నియామకాలలో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసెస్ ని పరిగణలోకి తీసుకొని నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్ మాట్లాడుతూ పార్ట్ టైమ్ అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధనకి రాష్ట్రవ్యాప్తంగా పార్ట్ టైం అధ్యాపకులు ఉద్యమిస్తున్నారని తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అభిప్రాయపడినారు. ధర్నా కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్, భగత్ సింగ్, స్వామి వివేకానంద, పెరియర్ రామస్వామి లాంటి ఉద్యమకారుల ఫోటోలను ప్రదర్శిస్తూ వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ మోనిక, డాక్టర్ సద్గుణ, డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రగతి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ విజయ, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ దాసు, డాక్టర్ రాజన్న, డాక్టర్ హరికుమార్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ రమేష్,డాక్టర్ మయూరి శ్రీవాత్సవ, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శంకర్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సురేష్, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






## నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా కమలాసన్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్, అంజన్ రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ వరంగల్ మరియు వి. శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, భూపాలపల్లి వారి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భూపాలపల్లి సంయుక్తంగా మహాముత్తారం మండలంలోని యత్నారం, సింగంపల్లి, ముకనూర్ మరియు బోర్లగూడెం గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 4 కేసులు నమోదు చేసి, ఐదు మంది నిందితులను అరెస్ట్ చేసి 24 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని 1000 లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేయడం జరిగిందని కాటారం ఎక్సైజ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య తెలిపారు. తదుపరి నాటు సారాయి అనర్థాలపై అవగాహనా కలిగించి, వాటిని తయారు చేసినా, కలిగి వున్నా, రవాణా చేసినా, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు వుంటాయని తెలిపారు. ఈ దాడులలో పాల్గొన్న అధికారులు కాటారం ఎక్సైజ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య, రాజా సమ్మయ్య, ఇన్స్పెక్టర్, డీటీఫ్, భూపాలపల్లిమరియు కాన్స్టేబుల్, వెంకట రాజు, కోటేశ్వర్, విమల మరియు సునిల్ పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్

**మహదేవపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం పెద్దంపేట, అంబటిపెల్లి గ్రామాలలో మంగళవారం రోజున ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు, పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, కటకం అశోక్, మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మాజీ సర్పంచ్ కోట సమ్మయ్య, వామన్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్, గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ వీధులలో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించిన ఎండి అక్బర్ ఖాన్. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించు కుందాం, ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మరి వాడలో త్రాగునీరు అందజేత..

### యుద్ధప్రాతిపదికన బోర్ మోటార్ బిగింపు...

### వెనువెంటనే స్పందించిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్

### హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

**కాటారం ఏప్రిల్ 22, ప్రభాతవార్త** గ్రామపంచాయతీ అంగడి బజార్ లోని కమ్మరి వాడలో గత కొన్ని రోజుల నుండి బోర్ మోటార్ చెడిపోయి నీరు రాక ఇబ్బంది పడడంతో వారు మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్ధన్ కి విన్నవించుకోవడంతో మంగళవారం వారు వెంటనే స్పందించి కొత్త బోర్ మోటార్ మరియు స్టార్టర్ ఇప్పించడం జరిగిందని తెలిపారు. పదవులు ముఖ్యం కాదు అని ప్రజల యొక్క కష్టసుఖాలే నాకు ముఖ్యమని ప్రజాసేవలో దూసుకుపోతున్నటువంటి తోట జనార్ధన్ కి ఆ వాడలోని ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు దుర్గం తిరుపతి ,అక్కపాక మల్లయ్య, కొండపర్తి ఆనందం , కొండపర్తి లచ్చయ్య, మహమ్మద్ అన్వర్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో వైభవంగా చిరుతల రామాయణం

### ..శ్రీరామ పట్టాభిషేకం..

### ప్రజలను ఆకట్టుకుంటున్న వివిధ పాత్రలు

**మల్హర్ రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రధాన కూడలి హనుమాన్ సెంటర్లో అంగరంగ వైభవంగా చిరుతల రామాయణ ఇతిహాసాన్ని ప్రదర్శిస్తున్నారు. శ్రీరామ తత్వాన్ని, పితృ వాక్య పరిపాలన, ధర్మ సంరక్షణ ప్రధాన ధ్యేయంగా సాగే రామాయణాన్ని ప్రస్తుత సమాజంలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు తెలియజేస్తున్న రామాయణ ప్రదర్శనను పలువురు ప్రజలు అభినందిస్తున్నారు. చెడుపై మంచి ఎల్లప్పుడూ విజయం సాధిస్తుంది అని రామాయణం ఎల్లప్పుడూ ప్రజలకు తెలియజేస్తూనే ఉంటుంది. అలాంటి అపూర్వ ఇతిహాసాన్ని ప్రజల కనులకు కట్టినట్లు చూపిస్తున్న కళాకారుల కృషిని ఎంత పొగిడినా తక్కువే అని ప్రదర్శన చూడడానికి భారీ గా విచ్చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు మెచ్చు కుంటున్నారు. శ్రీరామచంద్రుడిగా పైడకుల లక్ష్మయ్య, సీతాదేవిగా దివాకర్, రావణబ్రహ్మగా పైడకుల సమ్మయ్య, ఆంజనేయుడిగా ముడితనపల్లి సమ్మయ్య, లక్ష్మణుడిగా బండారి శివకుమార్ ముఖ్య



పాత్రలలో నటించగా ఆదివారం సరళ మరియు సుగంధి వేషధారణలో కనుకుల రాకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన నటనతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారు. సోమవారం వాలి పాత్రలో బొబ్బిలి సురేష్, సుగ్రీవుడి పాత్రలో శీను నటనతో అలరించారు. రావణబ్రహ్మగా పైడాకుల సమ్మయ్య తన గాంభీర్యమైన నటనతో రామాయణానికి మరింత వన్నె తెచ్చారు. రామాయణ ప్రదర్శనతో హనుమాన్ సెంటర్ వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలతో కోలాహలంగా మారింది. ఇలాంటి సందేశాత్మక ఇతిహాసాల ప్రదర్శన మరింత మందికి స్ఫూర్తి కలిగించాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాదనవేని రాజయ్య, శేనంరాయగట్టు, మాచర్ల సురేష్, దొబ్బేకి మల్లయ్య తదితరులు వివిధ పాత్రలలో నటించారు.

## పలిమెల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

మహదేవపూర్(పలిమెల), ఏప్రిల్ 22, ప్రభాతవార్త



పలిమెల పోలీస్ స్టేషన్ ను మంగళవారం రోజున కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రామచందర్ రావు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్ సిబ్బంది చేస్తున్నటువంటి విధులను అడిగి తెలుసుకున్నారు మరియు పోలీస్ స్టేషన్ కి సంబంధించినా రికార్డ్స్ ను పరిశీలించడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం తో జాగ్రత్త గా ఉండాలి అని, గోదావరి తీరప్రాంత గ్రామాలు మరియు మావోయిస్టులు దాటడానికి అనుకూలంగా ఉన్న గోదావరి ఫెర్రీ పాయింట్లు అయినటువంటి సర్వాయి యిపేట, దమ్మూరు, బూరుగు గూడెం, నీలంపల్లి, బండారి గూడెం, ముకునూర్ వంటి గ్రామాలను ఆనుకొని ఉన్న ఫెర్రీ పాయింట్లకు సంబంధిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మావోయిస్టులు దాటడానికి అనుకూలంగా ఉన్న ఫెర్రీ పాయింట్ ల పైన నిరంతర నిఘా ఉండాలని పలిమెల ఎస్సై జె. రమేష్ కు సూచించారు. విధి నిర్వహణలో జాగ్రత్త గా ఉండాలని హెచ్చరించారు. ముకునూర్ మరియు పలిమెల గుత్తి కోయ గూడెం లోని గుత్తి కోయల గురించి మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవ్ పూర్ సీఐ రామచందర్ రావు, ఎస్సై జె. రమేష్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సివిల్ మరియు టి ఎస్ ఎస్ పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో తాడిచర్ల కళాశాల మార్కుల పంట..

### విద్యార్థులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..

### ద్వితీయ సంవత్సరంలో 100!! ఉత్తీర్ణత

**మల్హర్ రావు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మంగళవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించింది. మొదటి సంవత్సరంలో 38 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించి 89!! ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం 57 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 57 మంది ఉత్తీర్ణత సాధించి 100!! ఉత్తీర్ణత శాతం సాధించింది. ద్వితీయ సంవత్సరంలో రామిడి చాందిని 973 మార్కులతో మండల టాపరుగా నిలువగా మొదటి సంవత్సరంలో రామిడి అనూష456 మార్కులు, రామిడి సిరిచందన 456 మొదటి సంవత్సరంలో టాపర్ గా నిలిచారు. వీరిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి అభినందించారు. గతంలో ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లేవారని ఈ సమస్యను రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా సత్వరమే సమస్య పరిష్కరించి తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పరీక్షలు



రాసే విధంగా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా విద్యార్థులకు దూర భారం తగ్గి చదువుకోవడానికి చాలా సమయం కలిసి రావడంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పరీక్ష కేంద్రం ఏర్పాటుచేసిన మంత్రి శ్రీధర్ బాబు మరియు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావ్, మాజీ సర్పంచ్ అశోక్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపుచంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, అర్ని ఉదయ్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల పెద్దమ్మ గుడి చైర్మన్ గా ముద్రవేణి సురేష్

**మల్హర్ రావు, ఏప్రిల్21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా ముద్రవేణి సురేష్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా వైస్ చైర్మన్ గా బొంతల శంకర్, ప్రధాన కార్యదర్శి ఆకుల ఓదెలు, కోశాధికారిగా ఆకుల సదానందం మరియు చిగిరి క్రాంతికుమార్,తిప్పని రాజయ్య, ఆకుల ఓదెలు, గంగుల ఓదెలు లను డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో కుల పెద్ద మనుషులు ఆకుల పర్వతాలు, ఆకుల నరసింగం, గోస్కుల లక్ష్మయ్య, ఆకుల స్వామి, సొసైటీ చైర్మన్ బొంగరి ఓదెలు, ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజేందర్,మరియు ముదిరాజ్ కులస్తులందరి సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది . ఈ సందర్భంగా ముద్రవేణి సురేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ దంపతులను ఘనంగా సన్మానం

**మల్హర్ రావు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కొండ రాజమ్మసమ్మయ్య దంపతులను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబుల ఆదేశాల మేరకు ఢిల్లీలో జరిగిన జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ జాతీయ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా స్వగ్రామానికి తిరిగి వచ్చిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలను సన్మా నించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల స్థాయి దళిత ఆడ బిడ్డను జాతీయ స్థాయి కార్యక్రమానికి పంపినందుకు మండల ప్రజల తరఫున మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి లకావత్ సహేందర్, కాంగ్రెస్ఓబీసీ సీనియర్నాయకులు విజయగిరి సమ్మయ్య, మండల జనరల్ సెక్రెటరీ తేప్పల రజిత, కొయ్యూరు గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మహేందర్, మాజీ కో ఆప్షన్ నెంబర్ కలిముద్దీన్, పాల్గొన్నారు.





## రోడ్లపైనే తిష్ట

### పశువుల సంచారంతో ఇబ్బందులు

### ప్రమాదాల బారిన పడుతున్న వాహనచోదకులు

*(పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో రోజురోజుకు పశువుల సంచారం పెరిగిపోతుంది. దీంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంత మంది పశువులను రోడ్డుపై వదిలేయడంతో రోడ్లపైనే సేద తీరుతున్నాయి. పరకాల హన్మకొండ హుజూరాబాద్ రహదారులు, ప్రధాన కూడలులపై కూర్చోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. పశువులు రాత్రిళ్ల రోడ్లపై కూర్చోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇవేకాక పలు కాలనీలలోని ప్రజలు పశువుల వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలు కూడా లేకపోలేదు. ఎవరి పైన ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదంటూ ప్రజలు ఆవేదన పడుతున్నారు. రాకపోకలకు ఆటంకాలు..రహదారులపై వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. పశువులను కట్టడి చేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల చాలా మట్టుకు రాత్రిపూట పశువులు రహదారులపై నిద్రిస్తున్నాయి. పశువులు పగటి పూట గుంపులు, గుంపులుగా రహదారుల వెంట తిరుగుతున్నాయి. మూగజీవాలు రోడ్లపైకి రావడంతో నిత్యకృత్యంగా రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో వాహనాచోదకులు చీకట్లో మూగజీవాలను ఢీకొట్టుతున్నారు. హుజూరాబాద్, హన్మకొండ వెళ్లే ప్రధాన రహదారులపై మూగజీవాల సంచారం అధికంగా ఉంటోంది. పట్టణంలో పశువులు వాహనాలకు మొబైల్ స్పీడ్ బ్రేకర్లుగా తయారయ్యాయి. పట్టించుకోని అధికారులు..రహదారులపై ఇష్టారాజ్యంగా తిరుగుతున్న మూగజీవాలను నియంత్రించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనచోదకులు, ప్రజలు వీటి వల్ల ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు శ్రద్ధపెట్టడం లేదు. వాస్తవానికి అడ్డూ, అదుపు లేకుండా తిరుగుతున్న ఆవులు, గేదెలు, ఎద్దుల యాజమానులకు నోటీసులు జారీచేసి అపరాధ రుసుం వసూలు చేయాల్సి ఉంటుంది. అయిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు





## క్రీడలతో నూతన ఉత్తేజం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

*పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)*

క్రీడలతో నూతన ఉత్తేజం కలుగుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణ శివారులోని మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ను మాజీ ఎమ్మెల్యే భిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం చాలా అభినందనీయం అనీ తెలుపుతూ, క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి అని తెలిపారు. అదేవిధంగా గెలుపు, ఓటములు ఆటలో సహజం అనీ, అందరు స్నేహపూర్వకంగా ఆడుకోవాలన్నారు. గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతి కుమార్, మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పరకాల సమన్వయ కమిటీ నాయకుడు దుబాసీ వెంకటస్వామి ,కొలనుపాక సిద్దు, నిర్వాహకులు ఎల్లారి చిన్ను, లడ్డు ,మంద టునీట్, వినాయక హాస్పిటల్ యజమాన్యం సతీష్, అఖిల్, ప్రణయ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధరిత్రి రక్షణకు పాటుపడదాం

### పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాష్

*ఏప్రిల్ 22, (ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

నేడు ప్రపంచ ధరిత్రీ దినోత్సవంసందర్భంగా కోటి విత్తనాల సేకరణ కార్యక్రమం భాగంగా మంగళవారం ఉదయం హనుమకొండ లోని సెంట్ థామస్ హైస్కూల్ లో పర్యావరణ పరిరక్షకుడు దేశం కోసం ప్రకాశ్ మాట్లాడుతూ ధరిత్రి రక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని మానుకొని ప్లాస్టిక్ ప్రత్యామ్నాయమైన జ్యూట్ బ్యాగులు క్లాత్ బ్యాగులు, స్టీల్ వస్తువులు మొదలగు వాటిని వాడాలని పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్, నిర్వాహకులు జంపాల మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు ధరిత్రీని సస్యశ్యామలంగా ఉంచడం కొరకు ఇంటి వద్ద వారు తిన్న ఫలములనుండి విత్తనాలను జమ చేసి వాటిని తీసుకొని రావాలని కోరారు. ఆ విత్తనాలు వర్షా కాలంలో విత్తడం ద్వారా చెట్లను పెంచడం జరుగుతుందని వివరించారు. విత్తనాలు ఇవ్వడం వలన ప్రతి ఒక్క విద్యార్థి ప్రకృతి ఎంతో మేలు చేసినట్లు అవుతుంది అన్నారు. అనంతరంనృత్య ప్రదర్శనలో అవార్డులు సాధించిన విద్యార్థులు అనవి నైన్త్ క్లాస్, కుషి సిక్స్ క్లాస్, సహస్ర ఫిఫ్త్ క్లాస్ లకు బహుమతులు అందజేశారు.




## మైలారంలో ముందస్తు బడిబాట కార్యక్రమం.

*శాయంపేట, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం మైలారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం హెడ్మాస్టర్ నాగ సుభాషిని ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగారు. బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, నోట్ పుస్తకాలతో పాటు మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, రమేష్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



## టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ కోర్సు బోధించుటకు ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 22 :*

రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టెక్నికల్ టీచర్ సర్టిఫికేట్ ( టిటిసి ) వేసవి శిక్షణ కోర్సులకు ఇన్స్ట్రక్టర్లుగా బోధించేందుకు అర్హులైన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. స్కూల్ అసిస్టెంట్ అయి ఉండి పోస్ట్ గ్రాడ్యువేషన్ మరియు ఎం ఈ డి పూర్తి చేసి ఉండాలి, సైకాలజీ, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, మేథడాలజీ, కర్ణాటక, హిందూస్థానీ సంగీతం ( గాత్రం ), మరియు టైలరింగ్ !! ఎంబ్రాయిడరీ మరియు డ్రాయింగ్ ట్రేడ్లలో బోధనానుభవం కలిగి ఉండాలి. కోర్సులు, హనుమకొండలోని శిక్షణ కేంద్రాల వివరాలు:1. కర్ణాటక హిందుస్తానీ గాత్ర సంగీతం కోర్సు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ 2. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ కోర్సు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్ 3. డ్రాయింగ్ కోర్సు ప్రభుత్వ అభ్యసనోన్నత పాఠశాల, లష్కర్ బజార్ఆసక్తి గల ఉపాధ్యాయులు పైన తెలిపిన కేంద్రాలలో పని చేయుటకు గాను నమూనా దరఖాస్తు ఫారాలను హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి తీసుకొని పూర్తిచేసిన ధరఖాస్తులను తేదీ: 25.04.2025 వరకు జిల్లా విద్యాశాఖాధికారి, హనుమకొండ గారి కార్యాలయంలో సమర్పించగలరని జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ప్రైవేట్ కు దీటుగా గురుకులాలు

### రాయపర్తి గురుకులంలో మెరిసిన విద్యార్థినిలు

*రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22*

ఈ రోజు వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, రాయపర్తి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం Bi.P.C. విభాగంలో బి. అశ్విత 981/1000, M.P.C. విభాగంలో బి. పవిత్ర 954/1000, vocational M.L.T. విభాగంలో తి.లయశ్రీ 991/1000 మార్కులు సాధించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో Bi.P.C. విభాగంలో Ch. వర్షిత 435/440, M.PC. విభాగంలో బి. శ్రీనిధి 445/470, vocational M.L.T. విభాగంలో ఠీ. హర్షిత 492/500 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 96!!, ద్వితీయ సంవత్సరంలో 98!! ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. సరిత మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## 24న ఎక్సైజ్ వాహనాల వేలం

*పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)*

పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ శాఖ వరంగల్ రూరల్ జిల్లా సూపరింటెంట్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో వేలం జరుగుతుందని వెల్లడించారు. పరకాల ప్రాంత వాహనదారులు 50 శాతం చెల్లించి వేలంలో పాల్గొని వాహనాలను సొంతం చేసుకోవచ్చని సూచించారు. పూర్తి వివరాలకు ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

# భద్రత బలగాల గుప్పిట్లో... కర్రెగుట్ట

చిగురుటాకుల వణుకుతున్న ఏజెన్సీ...
మోస్ట్ వాంటెడ్ హిడ్మా,బడే దామోదర్ లక్ష్యంగా ముమ్మర గాలింపు...
పనిచేయని కాల్పుల విరమణ శాంతి మంత్రం ...
తనిఖీలు,ఎదురు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్న దండకారణ్యం...
వందలాది భద్రతా బలగాల బూట్ల చప్పుళ్ళతో వణుకుతున్న కర్రెగుట్ట..
ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందినట్లు వినికిడి...
అధికారికంగా ధ్రువీకరించని భద్రతాబలగాలు...

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో వాజేడు వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాలు చిగురుటాకులా వణుకుతున్నాయి. భద్రతా బలగాల గుప్పిట్లో కర్రెగుట్ట ఊసూర్ బ్లాక్ అటవీ ప్రాంతం బంధీగా మారింది. ఈ క్రమంలో గోదావరి పరివాహక ప్రాంతాల సరిహద్దుల్లో ఉన్న గ్రామాలలో మళ్లీ టెన్షన్ మొదలైంది.వెంకటాపురం(నూగూరు) సమీపంలోని కర్రెగుటల్లో ఎదురు కాల్పులలో మావోయిస్టు మృతి చెందాడని తెలుస్తోంది.అధిక సంఖ్యలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్యల జరుగుతున్న ఎదురుకాల్పులతో మళ్లీ మన్యంలో అలజడి రేపినట్లయింది. కర్రెగుట్టల కీలక స్థావరంలో మావోయిస్టుల అగ్రనేతలు... వాజేడు, వెంకటాపురం మండలాలకు తలాపునే ఉన్న కర్రెగుట్టల చుట్టూ బాంబులు అమర్చామని ఇటువైపు గిరిజనులు ఎవరు రావద్దని మావోయిస్టులు రెండు వారాల క్రితం లేఖ విడుదల చేసిన సంగతి తెలిసింది.కర్రెగుట్టల కీలక స్థావరంలో మావోయిస్టుల అగ్రనేతలు హిడ్మా, బడే దామోదర్ లాంటి కీలక నేతలు ఉన్నారని భద్రతా బలగాలు భావించాయి.దీనికి ప్రతి సవాల్ గా జిల్లా పోలీస్ బాస్ కర్రెగుట పై పటిష్టమైన భద్రతకు చర్యలు చేపడుతున్నామని స్థానికంగా ఉన్న ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురికావద్దని తెలిపారు. 15 రోజులుగా ప్రశాంతంగా ఉన్న కర్రెగుట్టల ప్రాంతంను ఒక్కసారిగా భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. చతిస్గడ్ లో వరుస దాడులతో మావోయిస్టు అగ్ర నాయకత్వం కర్రెగుట్టలను అనువైన ప్రాంతంగా ఎంచుకొని ఇక్కడే తలదాచుకున్నట్లు భద్రతా బలగాలు సమాచారం సేకరించాయనీ తెలుస్తోంది. ఈ క్రమంలోనే కర్రెగుట్టలను భద్రతా బలగాలు చుట్టు ముట్టాయని సమాచారం.ఎదురుకాల్పులలో మృతి చెందిన మావోయిస్టు ఎవరు...? కర్రెగుట్టలను చుట్టుముట్టిన భద్రతా బలగాలకి, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయని తెలుస్తోంది. ఈ ఎన్కౌంటర్లో ఒక మావోయిస్టు మృతి చెందాడని తెలుస్తోంది.కానీ అధికారికంగా ఎటువంటి ధృవీకరణ భద్రతా బలగాల అధికారులు చేయలేదు. మోస్ట్



వాంటెడ్ హిడ్మా, బడే దామోదర్ సురక్షితంగా ఉన్నారా లేదా తెలియాల్సి ఉంది.వీరి ఇద్దరిపై సుమారు కోటి రూపాయల రివార్డు ఉంది. ఈ ఎన్కౌంటర్లో మరింత మృతులు పెరిగే అవకాశం ఉందని వినికిడి. ఈ ఘటనతో ఏజెన్సీ గ్రామాలు కంటిమీద కునుకు లేకుండా ఉన్నాయి

# సమస్యల పరిష్కారానికి ప్రతిఘటన పోరాటాలే శరణ్యం

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు
కామ్రేడ్ ఆవు నూరిమధు పిలుపు

**ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మార్క్సిస్టు మహో పద్యయుడు కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి సిపిఐ ఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అఖిలభారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ బొమ్మెడ సాంబయ్య అధ్యక్షతన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు ముఖ్య వక్తగా వచ్చినటువంటి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవు నూరి మధు పాల్గొని మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న దేశంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవిర్భావానికి ఒక చారిత్రక నేపథ్యం ఉన్నదని అంతకంటే ముందు కమ్యూనిస్టు పార్టీలుగా ఉన్నటువంటి సిపిఐ సిపిఎం పార్టీలు అనుసరిస్తున్న రివిజనిస్టు. నయా రివిజనిస్టు విధానాల మూలంగా సిపిఎం ఎల్ పార్టీ ఆవిర్భావానికి నాంది పలికిందని అన్నారు ఆనాటి నుండి నేటి వరకు విప్లవోద్యమం అనేక రకాలుగా నష్టాలకు గురైందని అయినా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని అంతేకాకుండా విప్లవకారుల ఐక్యత కోసం ఐక్య సంఘటనల కోసం ఎంఎల్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని పీడితవర్గానికి ఒక దిక్సూచి లాగా పనిచేస్తుందని విప్లవ పార్టీ నాయకత్వంలో ప్రజలు అనేక రకాల సమస్యలను పరిష్కరించు



కున్నారని ప్రధానంగా ఈ దేశంలో కీలకంగా ఉన్నటువంటి భూమి సమస్య పరిష్కారానికి నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందని మా నేపథ్యంలోనే ప్రజలను సమీకరిస్తుందని ప్రతిఘటన పోరాటాల వైపు అడుగులు వేస్తుందని తెలియజేశారు ఈ సభలో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనువాద శక్తులు ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని అందులో భాగంగానే మద్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలలో లభ్యమవుతున్న ఖనిజ సంపదలను దోపిడి దారులకు పెట్టుబడిదారులకు కట్ట బెడుతున్నాయని దీనికి వ్యతిరేకంగా మాట్లాడు తున్న ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను అర్బన్ నక్సల్స్ పేరుతో అక్రమంగా అరెస్టు చేసి జైలలో నిర్బంధిస్తూ చంపేస్తున్నారని ప్రధానంగా దేశంలో కోట్లాదిమంది కార్మికుల ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతూ పోరాడి సాధించుకున్నటువంటి పని గంటలను పెంచుతూ సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కులను పూర్తిగా కాల రాస్తున్నారని ప్రజలని కార్మికులని కులం పేరుతో మతం పేరుతో విభజన చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు దేశాన్ని మరో న్యాయ వలస దేశంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అందులో భాగంగానే మధ్యభారతంలో ఎంతో విలువైనటు వంటి కనీసంపదను కార్పొరేట్లకు కట్ట బెడుతున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్నటువంటి నక్సలైట్ల నిర్మూలన కోసం 2026 మార్చి 31ని ఒక డెడ్ లైన్ గా పెట్టి పని చేస్తున్నారని అన్నారు దేశంలో దోపిడీ పీడన అంచివేతలు ఆకలి అంటరానితనం ఉన్నంతకాలం వర్గ పోరాటాలు ఉంటాయని విషయాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు ప్రధానంగా కార్మికులు తమ హక్కుల కోసం పోరాట సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడం దేనికి సంకేతం అని భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజల ప్రయోజనాలను కాపాడుతామని చేసినటువంటి ప్రమాణాలు నీటి మూటలేనని పెద్దవా చేశారు ఇంకా ఈ సభలో గుండాల ఎంపీపీ ట్రైబల్ ఫోరం జాతీయ నాయకులు ముక్తి సత్యంతో పాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడి నరసింహ రాములు కుర్ర ఐలయ్య పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు పాకుల వెంకటస్వామి పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు లక్ష్మక్క భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా నాయకులు సిహెచ్ నరసింహ ప్రదీప్ కుమారస్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఓరుగంటి మొగిలి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ములుగు పట్టణ కేంద్రానికి చెందిన ఓరుగంటి మొగిలి ఇటీవలే అనారోగ్యం తో భయపడుతూ మృతి చెందగా పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించి కుటుంబానికి తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన అన్నారు .వారి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.







# జిల్లా విద్యాశాఖలో మండల స్థాయి జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ల ఎంపిక

ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు అప్లై చేసుకోవాలి
జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

**ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారి ఉత్తర్వుల ప్రకారము జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, తెలంగాణ మోడల్ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల నుండి మండల స్థాయి మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ ల గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుండి అప్లికేషన్లను ఈనెల 24వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు అందించు శిక్షణలకు ఈ రిసోర్సు పర్సన్ లను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా వీరిని ఎంపిక చేసి, ఎంపిక చేయబడిన జాబితాను ఎస్సీఈఆర్టీ తెలంగాణకు ఈ నెల 28వ తేదీ లోపల అందించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కావున ఆసక్తి కలిగిన తెలుగు మీడియం, ఆంగ్ల మీడియం !! ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు నిర్దేశించబడిన అప్లికేషన్ ఫారం ద్వారా అప్లై చేసుకోవాలని వారు తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# ఆదివాసి గిరిజన ప్రజా సంఘాల సదస్సుకు మూడు వీరేష్

**ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**



రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ గారి ఆధ్వర్యంలో హనుమకొండ లోని హరిత రెస్టారెంట్ లో 19/04/25. నుండి 21/04/2025 వరకు ఆదివాసి గిరిజన ప్రజా సంఘాల అవగాహన సదస్సులు ఈ సదస్సులకు వెంకటాపూర్ మండలం నుండి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్ నాయక్ పాల్గొనడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్న గిరిజనుల ఆదివాసులకు ఏ విధంగా ప్రయోజకులను చేయాలి. వాళ్లకున్న అవసరాలు ఏంటి ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి గవర్నమెంట్ ప్రవేశ పెడుతున్న అనేకమైన పథకాలలో ఆదివాసులు గిరిజనులకు సంబంధించిన పథకాలను రాష్ట్రంలో ఉన్న ఆదివాసి గిరిజనులు సక్రమంగా వినియోగించుకోవాలని ఇటీవల వచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆదివాసిగిరి పుత్రులు తప్పకుండా దరఖాస్తు పెట్టుకొని వినియోగించుకోవాలని అదేవిధంగా రాష్ట్రంలో దేశంలో ఆదివాసుల పైన జరుగుతున్నటువంటి అనేకమైన ఘోరమైన కుట్రలు ఎట్లా జరుగుతున్నది వాటిని మనం ఎట్లా ఎదుర్కోవాలి. వాటిని ఎదుర్కోవాలంటే మనం ఏం చేయాలి దానిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనే అంశాల పైన గత మూడు రోజుల నుంచి రాష్ట్ర నాయకులు ఏఐసీసీ పెద్దలు చాలామంది వచ్చి మనకు తెలియజేయడం జరుగుతుంది రాబోవు రోజుల్లో అదే సమావేశాలను జిల్లాలలో మండలాలలో పెట్టి అందరికీ తెలియ పరచాలని కోరుకుంటున్నాం.

# పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

ఇంచార్జ్ సిడిపిఓ విజయ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర గ్రామపంచాయతీ కార్యాలయంలో, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల, ఇంచార్జ్ సి డి పి ఓ విజయ, ఆధ్వర్యంలో మంగళవారం పోషణ అభియాన్ పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20వ తేదీ నుండి 15 రోజులుగా అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభియాన్ పోషణ పక్షోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని ఆమె అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా పస్రా సెక్టార్ లోని పస్రా గ్రామపంచాయతీ పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వ హించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఇంచార్జ్ సిడిపివో విజయ మాట్లాడుతూ, మహిళలు, గర్భిణీ స్త్రీలు ఇంటింటా పోషణ సంబరాలను జరుపుకుంటున్నారని ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సరైన పోషణతో సాధ్యమవుతుందని పోషణ లోపం ఎక్కడ కనిపించకూడదని, మహిళలలో పోషణ లోపం వలన పుట్టబోయే బిడ్డలు అంగవైకల్యంతో పుట్టడం జరుగుతుందని ఆమె అన్నారు.గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల పిల్లల వయస్సు వరకు గల వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సరైన పౌష్టికాహారం తీసుకుని రక్తహీనతకు లోను కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి తెలిపి మూడు సంవత్సరాల నిండిన పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించవలసినదిగా తెలిపి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే ప్రీస్కూల్ విద్యా విధానం గురించి తెలియజేశారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు నిర్వ హించడం జరిగిందని సి డి పి ఓ తెలిపారు . ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శారద, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రావణి, పంచాయతీ సెక్రెటరీ శ్వేత, ప్రథం, ఎన్జీవో అనిల్ కుమార్, అంగన్వాడి టీచర్లు, పద్మారాణి, పద్మావతి, సరిత, భాగ్య, జ్యోతి, సునీత, రజిత, ఊర్మిళ, రమాదేవి, తారాబాయి, సుశీల, ఆశా ఆశాలు మా దేవి,శ్యామల, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు



# మల్లూరు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**మంగపేట ఏప్రిల్ 22, ప్రభాత వార్త** శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మంగపేట మండల మల్లూరు గ్రామం లోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మే 8వ తేది నుండి 17 వరకు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, పారిశుద్ధం, త్రాగు నీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.!!పార్కింగ్ స్థలాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సైన్ బోర్డులు, త్రాగునీరు, టాయిలెట్ తదితర అన్ని చర్యలు చేపట్టా లన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగాలన్నారు. భక్తులకు చేపడుతున్న సౌకర్యాల కల్పనలో రాజీపడవద్దని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. దర్శనం కోసం క్యూ లైన్ లు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం మంత్రి కళ్యాణ బ్రహ్మోత్స వాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఈఓ, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాదికి మట్టి పనులు దోహదం

మండల వ్యాప్తంగా వందలమంది కి పనులు,

జిల్లాలోనె తలమానికంగా మారిన ఈ మట్టిపనులు,

పేదల కడుపు నింపుతున్న చెరువుల్లో పూడిక పనులు.

**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రీల్ 22)** పేదలకు ఉపాదికల్పిస్తున్న మట్టిపనులు కూలీలకు ఎంతగానో దోహదపడుతున్నాయి. చెరువుల్లో మండల వ్యాప్తంగా చేపట్టిన పనులు కూలీలకు కడుపునింపుతున్నాయి. ప్రతీరోజు ఉదయన్నే వెల్లడం చెరువుల్లో మట్టితవ్వడం ఆమట్టిని గడ్డపలుగుతొ తవ్వి,తట్టలతొ ఎత్తి ట్రాక్టర్లలొ పోస్తె రైతులకు చెందిన పొలాల్లొ పోస్తున్నారు. పోలాల్లొ ఆమట్టి భూసారాన్ని పెంచుతాయి. ప్రతి ఇంటిలొ ఒకరు, లేక ఇద్దరు వంతున ఈ మట్టిపనులకు పోవడం వచ్చిన డబ్బులతొ ఇంటిల్లి పాదికి సమస్యలు తీరిస్తున్నాయి. మండలవ్యాప్తంగా నడుస్తున్నాయి. ఎండతీవ్రత రాకముందే ఇండ్లకు చేరుతున్నారు. జిల్లాకే తలమానికంగా తాడ్వాయిమండలం లోచేపట్టిన పనులునిలిచాయి.ఈపనులను ఈ జి ఎస్ టి ఏ పరశీలించారు, జిల్లాలొ అగ్రగామిగా నిలిచేందుకు ఎంపిడి ఓ కృషి ఎంతగానో ఉందంటు న్నారు. ఏపి ఓ తనదైన శైలిలొ పనులుచేపట్టెందు చర్యలుచేపట్టారు.



పనులను పరశీలించుటకు గ్రామాలను సందర్సించుతున్నారు. కూలీలు ఎండ బారిన పడకుండా ఉండెందుకు మజ్జిక ప్యాకేట్లు పంపిణిచేస్తున్నారు. ఎండతీవ్రత నుంచితట్టుకునేందుకు టెంట్లను ఏర్పాటు చేయగా సేదతీర్చు కుంటున్నారు. అంతెకాకుండా. వడదెబ్బకు గురికాకుండా వైద్యసిబ్బంది అందుబాటులొ ఉంచుతున్నారు. ఈ జీ ఎస్ ఏపి ఓ గాని ,ఎంపి ఓ గాని మట్టిపనులు చేస్తున్న చెరువులను సందర్సించి పరశీలించితె పీల్డు అస్టెంట్లు కూడ జాగ్రత్తలు పాటిస్తారని పలుగ్గామాల ప్రజలు అంటున్నారు.

# టీఎన్జీవో ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను కలిసిన అంగన్వాడీ టీచర్లు

వేసవి సెలవులను మంజూరు చేయాలని వినతి

**ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీ పోలురాజు .. ఆధ్వర్యంలో గౌరవ మంత్రివర్యులు ..శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను ములుగు క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి టీఎన్జీవోస్ యూనియన్ డైరీ అందచేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించాలని, మే ..నెలలో వేసవి సెలవులు మంజూరు చేస్తూ సర్క్యులర్ జారీ చేయాలని, టి హెచ్ ఆర్ అమలు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు గడ్డం రమాదేవి, జాయింట్ సెక్రెటరీ శ్రీ వి.ఉదయ్ కుమార్ రెడ్డి, పబ్లిసిటీ సెక్రెటరీ శ్రీ ఎం.పరం సింగ్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎనగందుల సునీత, శ్రీమతి పుట్టా దేవిక, దేవకి, రోజా రాణి మొదలగువారు పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

# సింగల్ విండో డైరెక్టర్ ను పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క

మంగపేట ఏప్రిల్ 22, ప్రభాత వార్త



మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి, సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ గత కొద్దీ రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో గాయపడగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించాడు.ఈ కార్యక్రమం లోజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డితో పాటు గా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన మంత్రి సీతక్క

మంగపేట ఏప్రిల్22, ప్రభాత వార్త



మంగపేట మండలం చేరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి వెంకన్న కుమారుడు శ్రీనివాస్ మంజుల కుమార్తె గీతిక వివాహానికి హాజరై ఆశీర్వధించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి లతో పాటుగా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడిని ఖండించిన చింతలపూడి

ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

జమ్మూ కాశ్మీర్లో మంగళవారం జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జాతి మొత్తం ఏకతాటిపై ఉంటుంది. పర్యాటకులపై ఉగ్ర దాడి క్షమించరాదని అన్నారు. అమాయక ప్రజలపై ఉగ్రదాడి ఒక పిరికిపంద చర్య అని అన్నారు. అలాగే ఉగ్రదాడిని నీచమైన, అమానీయ చర్యగా పేర్కొన్నారు. ఉగ్ర దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మృతి చెందిన వారికి సంతాపం తెలుపతున్నాము. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాననీ ఆయన పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపి

**ఏప్రిల్ 30 లోపు ఇందిర ఇండ్ల ఎంపిక పూర్తి చేయాలి.**

**ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎల్.ఆర్.ఎస్ 25!! రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షి ంచేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి+3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25!! రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించారని అన్నారు. మరోసారి ఎల్ఆర్ఎస్ 25!! రాయితీ గడువు పొడిగింపు ఉండదని, ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, జిల్లా సహకార అధికారి నీరజ, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ ప్రసన్నరాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అబద్ధపు హామీలతో గద్దెక్కిన రేవంత్ రెడ్డి కార్యకర్తలను కాపాడుకుంటా

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలుసొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్**

*ఐనవోలు,ఏప్రిల్ 22,ప్రభాతవా*

అబద్ధపు హామీలతో ఓట్లు దండుకొని గద్దెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగె త్తిపోయి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరగా వారికి గు లాబీ కండువాలు కప్పి ఆయన సా ధారణంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ కంర్ల రమేష్,మాజీ ఉప సర్పంచ్ బొ ల్లం ప్రకాష్,కోల శ్రీనివా స్,,కాటబో యిన కుమార స్వామి,గాడుదల లింగయ్య,చిర్ర రాజేందర్,తల్లపెల్లి నాగరాజు,మ ర్లపల్లి రాజు,నూనె సాంబరాజు, జోగు సతీష్,జోగు రమేష్,ఆరూరి చింటూ,ఆరూరి లలిత,ఆరూరి పూ ల,బర్ల సుమలత,ఆరూరి అనితల తో పాటు మరి కొంతమంది ఉన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో సంక్షే మంతో పాటు అభివృద్ధి జరిగి సం తోషంగా అన్ని వర్గాల ప్రజలు కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు ఇ బ్బంది పడుతూ గత ప్రభుత్వాన్ని యాది చేసుకుంటున్నారన్నారు.కెసిఆర్ ఒక విజన్ తో పని చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లోపంతో ప్రజలను ఆగం పట్టిస్తు న్నారని విమర్శించారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.నాకు తెలిసి ఇద్దరే గొప్ప విజన్ ఉన్న నాయకులు నాడు ఎన్టీఆర్ ప్రజల సమక్షేమం కోసం పథకాలు పెడితే వాటిని పెంచి కొనసాగించి రైతుల సంక్షేమం కోసం సాగునీరు,24 గంటల విద్యు త్తో పాటు రైతు బంధు,రైతు భీమా పెట్టిన గొప్ప నాయకులు కెసిఆర్ అని కొనియాడారు.పార్టీని నమ్ము కున్న ప్రతి కార్యకర్తకి అండగా ఉం డి కాపాడుకుంటానని హామీ ఆన ఇచ్చారు.పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుం దన్నారు.27 న జరిగే రజతోత్స వ మహాసభను విజయవంతం చేయా ల్సి ందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ..సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్ కంజర్ల...... రెండు పర్యాయాలు సర్పంచ్ గా సేవలు అందించి గ్రామ అభివృద్ధికి కృషి చేసిన కంజర్ల రమేష్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి అనతి కాలంలోనే తిరిగి సొంతగూటికి చేరారు.సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి క్రమశిక్షణతో బాధ్య తగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నన్నారు.ఈ కార్యక్రమంలో మం డలం వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కలప ల్లి చందర్ రావు,మండల కన్వీనర్ తంపుల మోహన్,మండల ఇంచార్జ్ గుజ్జ గోపాలరావు,గ్రామ ఇంచార్జ్ పల్ల కొండ సురేష్,గ్రామ పార్టీ అధ్య క్షుడు అల్లం సోమయ్య,నాయకు లు మరుపట్ల దేవదాస్,దుప్పెల్లి కొ మురయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల త్వరితగతిన పరిష్కారం కోసమే భూ భారతి చట్టం

**-ఎమ్మెల్యే మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద**

*ఖానాపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

గతంలో భూ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎన్నో రోజుల సమయం పట్టేదని అలాంటి భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదలు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం భూభారతిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి రైతులందరికి అర్థమయ్యే రీతిలో వీడియోల ద్వారా అవగాహన ఏర్పరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 1971వ చట్టం ప్రకారం ఎన్నో రకాల భూములకు పరిష్కారం లేని సమస్యలు ఉండేవని అలాంటి సమస్యలను భూభారతి చట్టం ప్రకారం అన్ని సమస్యలకు పరిష్కారం లభించే విధంగా భూభారతి చట్టం రూపొందించడం జరిగిందన్నారు. భూ సమస్యలపై ఇదివరకు ఏ సమస్య వచ్చినా కూడా అధికారుల ఆదీనంలో లేకపోయే సరికి కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించే వాళ్లమని తెలిపారు. ఇప్పుడు అలాంటి సమస్యల్లో కూడా పూర్తి అధికారం అధికారులకు ఉందని అన్నారు. యువకులందరు భూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం కోసమే ఈ అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టంలో మొత్తం 23 సెక్షన్లు ఉన్నాయని ఈ సెక్షన్ల గురించి కలెక్టర్ రైతులందరికి అర్థమయ్యే రీతిలో వివరించి చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపురం మండలంలో మొత్తం 14 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని అధికారికంగా 28268 ఎకరాలు ఉండగా కేవలం 8650 మందికి పట్టాలు కలిగి ఉన్నారని వీరందరికి 11వేల ఎకరాలకే పట్టాలివ్వడం జరిగిందని అన్నారు. 4200 రైతులకు వివిధ కారణాల చేత పట్టాలు రాలేదని ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క



రైతుకు పట్టా అందేలా చూస్తామని అన్నారు. పట్టాలు వచ్చినట్లయితే ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకానికి రైతులందరు అర్హులు అవుతారని తెలిపారు. అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు అధికారులచే అంచనా వేయించడం జరిగిందని నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు పరిహారం అందిస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఎంఆర్వో కిరణ్‌కుమార్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఎంపిడివో సునిల్, ఏవో శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు....**

అకాల వర్షంతో పంటలు దెబ్బతిన్న రైతులకు అధికారులచే తప్పుడు సర్వే చేయించారని నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి సర్వే చేయించి నష్టపరిహారం అందించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డగించారు.

# ఇంటర్ ఫలితాల్లో హసన్ పర్తి ప్రభుత్వ కళాశాల హవా

*హసన్ పర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 66వ డివిజన్ హసన్ పర్తి ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపుల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ బి సుమతి విలేకరులతో మాట్లాడుతూ బీపీసీ గ్రూపులో కె. శివ చరిత 989 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకును పొందినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ గ్రూపులో జి. విష్ణువర్ధన్ 988 మార్కులు, జి. విశ్వాని 954 మార్కులు, పి. విశ్వ శ్రీ 944 మార్కులు, సి ఈ సి. గ్రూపులో జి సుస్మిత 939 మార్కులు, టి పున్నమి చందర్ 925 మార్కులు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సిహెచ్. సాత్విక్ 452 మార్కులు, శ్రీ వర్ష 447 మార్కులు, టి సాహితీ 446 మార్కులు, బిపిసి విభాగంలో ఎం ఆదిత్య 435 మార్కులు, ఎం శరణ్య 431 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు చకిలం రాజేశ్వర రావు, ప్రిన్సిపాల్ సుమతి ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.





# రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం........

ప్రభాత వార్త ఎల్కతుర్తి ....

**.జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ......**
**మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ ........**
**తలసాని శ్రీనివాస్ యాదవ్ ........**
**ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఎమ్మెల్సీలు ......**
**పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ....**
**ఎం ఎల్ సి.తక్కలపల్లి రవీందర్రావు ......**
**మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్. ......**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదారి బాలమల్లు ......**

నాగుర్ల వెంకన్న వాసుదేవ రెడ్డి శోభన్ బాబు వై సతీష్ రెడ్డి రాకేష్ రెడ్డి రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం కిషన్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉన్న పదవులకు పంగనామం పెట్టి కొత్త హామీలకు ఎగనామం పెట్టి ప్రజా పాలన పేరుతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేస్తుందన్నారు అనంతరం మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది ప్రజలతో సభ ప్రాంగణానికి ఈనెల 27న సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటామన్నారు కేసీఆర్ గారు ఒక్కరుగా ఉద్యమ నాయకుడిగా ముందుండి సబ్బండ వర్గాల ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని భుజాన ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు అనేకమంది తెలంగాణ కోసం అమరులయ్యారు అని అన్నారు 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను ఏది సంపూర్ణంగా అమలు చేయలేకపోతున్నారు మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు సిద్ధంగ ఉన్నారు కాంగ్రెస్ హామీలు ఇచ్చుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు శివాజీ సతీష్ హింగే భాస్కర్ అంబాల రాజ్ కుమార్ శ్రీకాంత్ యాదవ్ చిట్టి గౌడ్ ఉట్కూరి కార్తీక్ కిరణ్ గౌడ్ కొంగ ప్రవీణ్ డెంగు రమేష్ బొంకురి కార్తీక్ నవీన్ అనిల్ మురళి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణకే మణిహారం ఏకశిలా విజయ విహారం

### ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఏకశిలా జూనియర్ కాలేజి విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 202425 విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఏకశిలా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో పి, కావ్య 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. అలాగే పి సాయి గణేష్ , డి సాయిరాజ్, ఎం గణేష్ ముగ్గురు 466 మార్కులు సాధించి తమ సత్తా చాటారు . అలాగే బైపిసి విభాగంలో టి లహిత, పి అర్చన లు ఇరువురు 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించారు. పి హాసిక, ఇ , అర్చనలు 436 మార్కులు సాధించి ఏకశిల విద్యాసంస్థల పేరు నిలబెట్టారు.సీఈసీ, ఎం ఇ సి విభాగంలో సి ఇ సి విభాగంలో ఎండి సానియా 500 మార్కులకు గాను 488, ఏ రష్మిక 487 మార్కులు సాధించారు, ఎం ఇ సి విభాగంలో టీ అశ్విత 495 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో జె ప్రతీశ్వర్ వెయ్యి మార్కులకు గాను 993 మార్కులు ఈ మనోజ్ఞ 990 మార్కులు సాధించారు బైపిసి విభాగంలో డి లక్ష్మీ ్మ వైష్ణవి 990 మార్కులు సాధించారు సౌమ్య తన్వీర్ 974 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నిరంతర యాజమాన్య పర్యవేక్షణలో పటిష్టమైన ప్రణాళిక సమిష్టి కృషి సహజ నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రేరణ తరగతులు ఒత్తిడి లేని విద్య కోసం ప్రముఖ వ్యక్తులతో అవగాహన సదస్సులతోపాటు అత్యుత్తమైన బోధన క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం తో తిరుగులేని విద్యాసంస్థలుగా మా ఏకశిలా విద్యాసంస్థలు నిలుస్తున్నాయని తెలిపారు ఈ సమావేశంలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కాలేజీ అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఇంటర్ ఫలితాలతో పాటు కాంపిటేటివ్ పరీక్షలైన జేఈఈ మెయిన్స్ 2025 లో అత్యుత్తమ ఫలితాలను సాధించామని నీట్ ఎంసెట్లో కూడా మంచి ర్యాంకులు సాధిస్తామని నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి తో పాటు డైరెక్టర్లు జితేందర్ రెడ్డి ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి తిరుపతిరెడ్డి, రాజి రెడ్డిలతో పాటు బోధనా సిబ్బంది విద్యార్థుల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# ఇంటర్ ఫలితాల్లో సిగ్మా జూనియర్ కాలేజీ జయభేరి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 202425 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ (హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ )లోని సిగ్మా జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు సిగ్మా జూనియర్ కళాశాల చైర్మన్ సూదుల జయపాల్ రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫలితాల సందర్భంగా సిగ్మా




జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ ఫలితాల్లో సిగ్మా జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ బైపీసీ విభాగాల్లో రాష్ట్రస్థాయిలో ఫలితాలు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను బి అర్జున్ 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఎస్ శ్రీకర్, ఎం ప్రతిభ లు 467 మార్కులు వి శ్రావ్య 467, జి శృతి, జి వైష్ణవి, కె రుచిత లు 466 మార్కులు సాధించారని బైపీసీ విభాగంలో మొత్తం 440 మార్కులకు గాను 435, సీసీ విభాగంలో ఏ జ్యోతిర్మయి 500 మార్కుల గాను 486 మార్కులు సాధించి తమ సత్తా చాటారని తెలిపారు.ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో....ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కూడ మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఎంపీసీ విభాగంలో పి నేహారెడ్డి మొత్తం 1000 మార్కులకు గాను 992 మార్కులు జి సిరివెన్నెల 991 ఎన్ ,దుర్గాభవాని 990 మార్కులు సాధించి సిగ్మా కాలేజీ ప్రతిష్టను పెంచారని చెప్పారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కాలేజీ అధ్యాపక బృందాన్ని సిగ్మా విద్యా సంస్థల చైర్మన్ సూదుల జయపాల్ రెడ్డి అభినందించారు.

# నేడు ఎల్కతుర్తికి కేటీఆర్ రాక..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలోనీ చింతలపల్లి దగ్గర టి ఆర్ ఎస్ 25 సంవత్సరాల వార్షికోత్సవ సిల్వర్ జూబ్లీ పండుగను ఏర్పాటు చేయుటకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు మాజీ ఐటి శాఖ మంత్రి తారక రామారావు నేడు మండల కేంద్రానికి వస్తున్నట్లు టిఆర్ఎస్ వర్గాలు తెలిపారు ఈ సందర్భంగా సభ స్థలాన్ని పరిశీలించి 27న జరిగే కార్యక్రమాలపై చర్చించి వివిధ అంశాలపై చర్చిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో శివాని విశ్వరూపం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024 25 విద్యా సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో వరంగల్ కు చెందిన ఏకశిలా జూనియర్ కాలేజ్ విద్యార్థులు తమ విశ్వరూపం ప్రదర్శించారు. తను విభాగాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి విజయ దుందుభి మోగించారు

ఎంపీసీ విభాగంలో..

ఎంపీసీ విభాగంలో నేరెళ్ల రిషిత, నాగుల నవదీప్ 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. ఎల్ ,చక్రిక , నూటికి జస్వంత్, వరుణ్ తేజ, శివ కుమార్, నాలపు తేజశ్రీ, బండి పూజిత, బక్క సంధ్య మొత్తం ఏడుగురు విద్యార్థులు 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో..బానోతు స్వాతి 440 మార్కులకు గాను నాకు 435 మార్కులు సాధించారు. అలాగే మేకల ఇంద్రజ 434 మార్కులు సాధించి సత్తా చాటారు..

ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాల్లో కూడా శివాని విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. చీరాల సజిత కంచనకుంట్ల మాధవి లు ఇరువురు 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించారు. బోనగిరి మనిషా, రసూరి నక్షత్ర 993 మార్కులు, కంచ దివ్యశ్రీ, కంకణాల శరోని రోజా 992 మార్కులు , పో రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి 991 మార్కులు అలాగే పూజారి జెమిని 990 మార్కులు సాధించారు.

బైపీసీ విభాగంలో...

ఆరే హర్షిని 1000 మార్కులకు గాను 993 మార్కులు గుండా హన్సిక మరియు మూడు సుస్మితలు 992 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శివాని విద్యాసంస్థల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తమ విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారని ఇంటర్ ఫలితాలతో పాటు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ జె ఇ ఇ మెయిన్స్ 2025 లో కూడా శివాని కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని రాబోయే ఎంసెట్ మరియు ఇతర పరీక్షలలో కూడా మా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇంతటి విజయాలను సాధించిన కళాశాల విద్యార్థిని విద్యార్థులను అధ్యయక బృందాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ జి సురేందర్ రెడ్డి, వి చంద్రమోహన్, డైరెక్టర్లు తాడగొని రాజు, రమేష్ మురళీధర్ సురేష్ సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**- భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**- ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్‌లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్‌లు, పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజాప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3వేల 500ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30లోపు మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతిమండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతిమండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి+3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25శాతం రాయితీ గడువు పొడిగింపు ఉండదని ఈఅంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం కావాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు గోపీరామ్, వెంకన్న, డిఆర్డీఓ పీడీ వసంత, హౌసింగ్ పిడి తదితరులు పాల్గొన్నారు



# రంగప్ప చెరువుతోపాటు ఇతర కుంట శిఖాలకు ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించాలి

**- సీపీఎం పట్టణ కమిటీ డిమాండ్**

**- "వార్త" ప్రభావం..**

*జనగామ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని రంగప్ప చెరువు, గార్లకుంట, బండకుంట కొత్తకుంట బతుకమ్మ కుంట (ధర్మోనికుంట) మూలోని కుంట శిఖం భూముల పరిరక్షణకు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రంగప్ప చెరువు సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టూ నివాసాలతోపాటు చెరువు శిఖం ఎఫ్.టి.ఎల్ భూమిలో అక్రమంగా వెలిసిన వెంచర్లవల్ల చెరువు విస్తీర్ణం కుదించకపోయిందన్నారు. అక్రమార్కులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత ప్రభుత్వం హయాంలో పాలకుల అధికారుల అండదండలతో అక్రమంగా వెంచర్లు చేసి ప్లాట్లు చేసి రోడ్లువేసి అమ్మారని ఫలితంగా చెరువు విస్తీర్ణం తగ్గిపోయిందని ఆందోళన వెలిబుచ్చారు. యదేచ్ఛగా పట్టణంలో కూలగొట్టిన ఇండ్ల మట్టిని చెరువులో పోస్తున్నారని అన్నారు. పట్టణ పరిధిలోని అన్ని చెరువు కుంట శిఖాలను ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సందర్శించి భూముల పరిరక్షణ కోసం వెంటనే ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధిలో హద్దులు నిర్ణయించాలని చెరువు శిఖాలలో ఉన్న అక్రమ వెంచర్ల లోని ప్లాట్ల రాళ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే జనగామ పట్టణ సుందరీకరణలో భాగంగా రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి బోటింగ్ ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, చెరువుకుంటల భూముల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ నాయకులు ధరావత్ మహేందర్ నాయక్ భూనాద్రి వెంకటేష్ గంగారబోయిన మల్లేష్ రాజ్ మేడ ఆనంద్ కోయల్ కార్ సత్య రాంజీ సుధాకర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# రాజీవ్ యువవికాసం అమలుకు బ్యాంకర్లు సహకరించాలి

**- భూగర్భ జలాలపరిరక్షణ అందరి బాధ్యత**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా రాజీవ్ యువ వికాస పథకం గురించి బ్యాంకర్లతో ,వాల్టా చట్టం ప్రకారం జిల్లా లో చేపట్టాలిసిన చర్యలపైన వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతీదరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలను అందించాలన్నారు. బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పుస్తకం, సదరం సర్టిఫికెట్ మరియు ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పథకం అమలుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత భూగర్భ వనరులను కాపాడుతూ.. నీటిని సంరక్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన వాల్టా చట్టంను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణపై మంగళవారం భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందనితెలిపారు. భూగర్భ జలాలను కాపాడుతూ, వాటిని పెంపొందించడం లో భాగంగా వివిధ శాఖల అధికారులు తీసుకుంటున్న చర్యలకు సంబందించిన నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. నీరు ఎక్కువ ఎక్కడ నిలబడుతుంది, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిగృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు త్రవ్వటం, విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చని కలెక్టర్ తెలిపారు. అన్నిశాఖల అధికారులు, ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పిడి డిఆర్డిఏ వసంత, డిపిఓ స్వరూప, అన్ని సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకర్ లు పాల్గొన్నారు.



# ధరణి పేరుతో గత ప్రభుత్వం దోపిడి చేసింది: ఎమ్మెల్యే దొంతి

## - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ధరణి పోర్టల్ ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా భూదోపిడికి పాల్పడిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. భూభారతి 2025 చట్టంపై చెన్నారావుపేట రైతు వేదికలో మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణిలో తహసీల్దార్లకు ఆర్డీవోలకు అధికారం లేకుండా పోయిందన్నారు. కేవలం జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందినంత దండుకున్నారన్నారు. అలాంటి మోసపూరిత దరణిని కాంగ్రెస్ అంతమొందించిందన్నారు. దాని స్థానంలో రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి నూతన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీని ద్వారా పెండింగ్‌లో ఉన్న సదాబైనామా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అలాగే వారసత్వ హక్కులు పరిష్కారం అవుతాయన్నారు.



అంతేగాక గ్రామస్థాయి నుండి భూములకు సంబంధించిన అన్ని రకాల వివరాలు ఎప్పటికప్పుడు భూభారతి వెబ్‌సైట్‌లో ఉంటాయన్నారు. ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మండలంలో 11 రెవిన్యూ, 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. ఇందులో 29259 ఎకరాలు సేద్యంలో ఉండగా 17685 ఎకరాలకు పట్టాలు ఉన్నాయన్నారు. మరో 11574 ఎకరాలకు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. అంతేగాక సాదాబైనామాలో సైతం 4వేల ఎకరాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో మరికొన్నిటికి పట్టాలు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన వాటికి రెండు మూడు రోజుల్లోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని సభ వేదికపైనే జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ ఫణికుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, మండల అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, రమాబాయి, ఆవుల రాములు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్‌దెస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి నల్ల మనోహర్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటి 16, 22వ వార్డుల సన్నాహక సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో జరగబోయే రజతోత్సవ మహాసభకు అందరు గడప గడప నుంచి ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మార్పు మార్పు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ పేద ప్రజలకు రైతులకు, మహిళలకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా మోసం చేస్తుంది కాబట్టి రాభోయే రోజుల్లో ప్రజలు బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు అధ్యక్షులు గోనె యువరాజు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్, పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, పుల్లూరి స్వామిగౌడ్, 16వ వార్డు అధ్యక్షుడు మడికొండ నరేందర్, పట్టణ నాయకులు రాయరాకుల సారంగం, కొమ్ముల కర్ణాకర్, మంద ప్రకాష్, మదాసి సదానందం, మహిళా నాయకురాలు స్వరూప, అశోక్, సంగెపు రాజేశ్వర్, సంగెపు సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో బుదరావుపేట మోడల్ జూనియర్ కాలేజి విద్యార్థుల ప్రభంజనం



ఖానాపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

2024- 25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఐపీఈ ఫలితాల్లో బుదరావుపేట మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. విద్యార్థుల అభినందన సమావేశంలో ప్రిన్సిపాల్ పెర్క సునీత మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళిక, విద్యార్థుల శ్రమకు తగ్గ ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. తమ ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషిని అభినందించారు. నూతనంగా బదిలీపై వచ్చిన అధ్యాపక బృందం చక్కటి ఫలితాలు సాధించడంలో ముందుండి కృషి చేశారని అధికారులు, తల్లిదండ్రులు ప్రసంగించారు. బిపిసి రెండవ సంవత్సరంలో బానోతు దివ్య 971, అక్షిత 956, యామిని 930, ఎంపిసి రెండవ సంవత్సరం శివదుర్గా 948, గీతిక 941, చందన 933, రచన 926, సీఈసీ సెంకడ్ ఇయర్ బి.శ్రీవల్లి 920, మేఘన 911, మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో కే.ఉదయ్‌కుమార్ 461 మార్కులు, ఎం.ప్రశాంత్ 441, కే.ఉమేష్ 432 సాధించారు. మొదటి సంవత్సరం బిపిసి విభాగంలో బి.భవిత 402, కళ్యాణి 387 సిఈసిలో సరస్వతి, శ్రావ్య 378 మార్కులు సాధించారు. ఈ అభినందన కార్యక్రమంలో సీనియర్ పీజీటీ కాసుల రవికుమార్, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, సయేరా తస్నీమ్, రాజేందర్, వేణు, రాజేంద్రప్రసాద్, పద్మావతి, శ్రీధర్, నర్సయ్యచారి, స్రవంతి, విగ్నేశ్వరరావు, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీవికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

నెక్కొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ప్రకటించిన






ఫలితాల్లో శ్రీవికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండవ సంవత్సరం విద్యార్థులలో ఎంపిహెచ్‌డబ్ల్యూ గ్రూప్ నుండి బానోతు సంధ్య 903/1000 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపిహెచ్‌డబ్ల్యూ గ్రూప్ నుండి బానోతు అరుణ 463/500, ముత్యాల ఐశ్వర్య 462/500, భట్టు సంజన 429/500 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంఎల్‌టి గ్రూప్ నుండి నేరెల్లి ప్రశాంత్ 406/500 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ అంజన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రెంటాల ఆనందరావు, కొత్త మధుకర్‌రెడ్డి, బాణాల నాగరాజు, అధ్యాపకులు బానోతు రాము, ఎండి నజీమా తదితర అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.



## ఇంటర్ పలితాల్లో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త





రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో నల్లబెల్లి కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలికలు ప్రతిభ కనబర్చారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ వృత్తివిద్య కోర్సులో 23మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 23మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి వంద శాతం ఉత్తీర్ణులయ్యారని గురుకుల ప్రత్యేకాధికారి సునిత పేర్కొన్నారు. సిఇసి ఇంటర్ రెండవ సంవత్సరంలో 14మంది విద్యార్థుల్లో 13మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 9మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో 29మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 29మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సీఈసి మొదటి సంవత్సరం 13మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ రెండో సంవత్సరం వెయ్యి మార్కులకు గాను సిహెచ్ హారిక అనే బాలిక 942 మార్కులు, కే.దివ్య 933 మార్కులతో ప్రతిభ కనబర్చారు. సీఈసీ రెండవ సంవత్సరంలో జి.నందిని కే.వర్షితలు అత్యధిక మార్కులు సాధించారు. ఎంపిహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం జె.హారిక, బి.రుద్రిక ప్రతిభ కనబర్చారు. సీఈసీ మొదటి సంవత్సరం ఏ.రాధిక, వి.అంఖిత అనే బాలికలు ప్రతిభ కనబర్చగా మొత్తంగా కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంలో ఆ బాలికలను ప్రత్యేకాధికారి సునితతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు.

## కష్టపడి పనిచేసిన వారికి మంచి గుర్తింపు

నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని పట్టణ సంచార ప్రభారిగా విచ్చేసిన దుంకదువ్వ రంజిత్ అన్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే ఒక క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ అని సామాన్య కార్యకర్తలు, నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా చేసేటువంటి పార్టీ అని పార్టీలో కష్టపడితే ఉన్నతమైన స్థానాలకు చేరవచ్చని పార్టీ కోసం పనిచేసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిషలు కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామ్‌చందర్, మాజీ కౌన్సిలర్ గోల్యానాయక్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణగౌడ్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ విద్యార్థినీలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఇంటర్ వార్షిక పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ కళాశాలల






విద్యార్థినీలు సత్తాచాటారు. మంగళవారం విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ, సంవత్సరం పరీక్షల్లో కస్తూర్బా గురుకులంలోని ఎంపిహెచ్‌డబ్ల్యూ విభాగం మొదటి సంవత్సరంలో పి.ఐశ్వర్య 500 మార్కులకు గాను 495 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం, బి.మహేశ్వరి 478 మార్కులతో రెండో స్థానం, రెండో సంవత్సరంలో టి.వైష్ణవి 979 మార్కులతో ప్రథమ స్థానం, సిఇసి ప్రథమ సంవత్సరంలో 374 మార్కులతో ఏ.నిఖిత కళాశాల ప్రథమ స్థానం సాధించినట్లు గురుకులం ప్రత్యేకాధికారి ఎం.జ్యోతి తెలిపారు. ఈ మేరకు వారిని అభినందించారు.

-అమీనాబాద్ మోడల్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సెకండియర్ బిపిసిలో పెండ్యాల అక్షయ 970 మార్కులు, మంచిక లక్ష్మిప్రసన్న 861 మార్కులు, ఎంపిసి సెకండియర్‌లో వేమునూరి కీర్తన 967 మార్కులు, బొల్లోజు రిషిత 927 మార్కులు, సీఈసీ సెకండియర్‌లో కొంకాల సౌమ్య 837, బాదావత్ మమత 699, ఎంపిసి మొదటి సంవత్సరంలో గందం హాసిని 452, బిపిసి ఫస్టియర్‌లో యుద్దమారి అంజలి 412, జన్మ పూజిత 399 మార్కులు సాధించి మరోసారి సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ జ్యోతి తెలిపారు.

## మైనర్ బాలిక అదృశ్యం

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలిక అదృశ్యమైనట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన 17 అనే మైనర్ బాలిక ఈ నెల 19న ఇంట్లో నుండి బయటికి వెళ్లిందని అప్పటి నుండి ఇంటికి తిరిగి రాలేదని దీంతో కుటుంబ సభ్యులు వారి బందువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకి లభ్యం కాలేదని దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## భూభారతితో చట్టం ప్రకారం హక్కులు.

**..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*.చిట్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

దశాబ్దాల కాలంగా రైతుల భూముల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టాన్ని రూపొందించిందని భూ భారతి తో రైతుల భూములకు చట్టం ప్రకారం హక్కులు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదికలో ఆర్డీవో అధ్యక్షతన భూభారతిపై మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డిలు ప్రిన్సిపుల్ సెక్రెటరీ నవీన్ మెటల్ దీర్ఘకాలికంగా సమీక్షలు జరిపి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టం ప్రకారం రైతుల సమస్యలను పరిష్కరించి జూన్ 2న ఆర్ వో ఆర్ పట్టేదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంద ని చెప్పారు. తాహ సిల్దార్ స్థాయి నుండి మొదలుకొని సి సి ఏ స్థాయి వరకు వెళ్లే హక్కులను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా కన్నతల్లి హక్కుల వలె రైతులకు హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ దరఖాస్తులు స్వీకరించిన నాటి నుండి 30 రోజుల్లో



పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ధరణి పోర్టర్ ద్వారా అనేకమంది రైతులు భూములపై హక్కులు కోల్పోయారని, రైతు భరోసా కు , రైతు బీమాకు నోచుకోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఎమ్మెల్యే ఆరోపించారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతిని సద్వినియోగం చేసుకొని ఆర్ ఓ ఆర్ పట్టేదారు పాస్ పుస్తకాలను పొందాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి మండలాన్ని మోడల్ మండలంగా తీసుకోవాలని కోరారు.అనంతరం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. సమావేశంలో ఆర్డీవో రవి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అశోక్ కుమార్, డి ఆర్ డి ఓ నరేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, డి ఎం రాములు, తహసిల్దార్ హేమ, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఏవో శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

*చిట్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*

మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో, నవాబుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడు తుందని చెప్పారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించకుండా నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, మద్దతు ధరతో పాటు, ప్రభుత్వం క్వింటాకు రూ 5 వందల బోనస్ ను పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డీవో రవి, జిల్లా సివిల్ సప్లై అధికారీ శ్రీనాథ్, డి ఆర్ డి ఓ నరేష్, డి ఎం రాములు, మార్కెట్



చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కార్యదర్శి కనక శేఖర్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి రాజ కొమురయ్య, ఏపీఎం మంజుల, మండల సమాఖ్య అధ్యక్షురాలు కొక్కుల ఉమా రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతాలు వేరైనా... మనుషులంతా ఒక్కటే

*చిట్యాల ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*



మతాలు వేరైనా... మనుషులంతా ఒక్కటే అని భావించిన కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ మంగళవారం హనుమాన్ స్వాములకు అన్నదానం( బిక్ష) ఏర్పాటు చేసి మత సామరస్యాన్ని చాటారు..మండల కేంద్రంలోని చింతల్లపల్లి ప్రసన్నాంజనేయ ఆలయంలో హనుమాన్ స్వాములకు అన్నధానం చేసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సందర్భంగా రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, మతాలు వేరైనా భావం ఒక్కటేనని, మనుషులంతా సమానమని అన్నారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు అకుల రాజు, హరీష్, పిట్టల నాగరాజు, కోడెల నరేష్, పెరుమాండ్ల రాజు, కంచం అంజిత్, సదానందం, తూముల రాజు, సతీష్, సూత్రపు నాగవంశీ, చిలుముల హరిప్రసాద్, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## రూ 5 లక్షల తో మోడల్ ఇందిరమ్మ ఇల్లు.

చిట్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ 5 వ్యయంతో మోడల్ ఇందిరమ్మ గృహాన్ని నిర్మిస్తున్నారు. ఇ ఈ రాజలింగు పర్యవేక్షణలో ఇందిరమ్మ మోడల్ గృహాన్ని నిర్మిస్తున్నారు. గృహంలో హాలు, కిచెన్, బెడ్ రూమ్, అటాచ్డ్ బాత్రూం ల సముదాయంతో నిర్మిస్తున్నారు. ఇందిరమ్మ గృహాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు గృహనిర్మానాన్ని చేపట్టడం జరుగుతుందని హౌసింగ్ ఏఈ రాజలింగు తెలిపారు.

## విష్యత్తు తరాల ఆరోగ్యాన్ని ఎపోషణ పథకాలు కీలకం..

*.ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

పోషణ పక్షం 2025 నుండి 22 ఏప్రిల్ 2025 వరకు అవగాహన సదస్సులు, ఆరోగ్య సదస్సులు, పోషకాహార ప్రదర్శనలు, వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఏప్రిల్ 22 చివరి రోజున పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై, పోషణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. ..ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.."భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచేందుకు పోషణ పథకాలు కీలకం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించేందుకు అందరూ బాధ్యత వహించాలి. ప్రతి తల్లి తన శిశువును ఆరోగ్యవంతంగా పెంచేందుకు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి" అన్నారు. ..అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ.. "పోషణ పక్షం సందర్భంగా గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహార సదస్సులు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. సమాజంలో పోషకాహార అవగాహన పెరుగుతుందన్నారు. పోషణ అభియాన్ ను విజయవంతం చేయడంలో ఆంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల పాత్ర అమూల్యం" అని తెలిపారు...మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ.."పిల్లల్లో పోషకాహార లోపాలను నిర్ధారించేందుకు బరువు, ఎత్తు కొలతలు, హేమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాం. గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా పోషకాహార కిట్లు, అవగాహన పుస్తకాలు అందించాం" అని ప్రత్యేకంగా 1000 రోజుల ప్రణాళికలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది అని వివరించారు...సీడీపీఓ రాధికరెడ్డి మాట్లాడుతూ.. "ఆంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 15 రోజులపాటు పోషణ కార్యకలాపాలు, తల్లులకు పోషకాహార శిక్షణ, పోషణ పై నాటకాలు, పోటీలు నిర్వహిస్తాం..తదుపరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీమంతాలు, అక్షరాబ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో భాగంగాపోషకాహార ప్రదర్శన లు చేశారు వివిధ ధాన్యాలు, పప్పుదినుసులు, పండ్లు, కూరగాయలు, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే పోషకాహార వంటకాలు ప్రదర్శించారు. సంక్షేమ శాఖ సిబ్బంది, ఆంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు.**

*. భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:*



నిరుద్యోగ యువత జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయనీ భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు ఒక ప్రకటన తెలిపారు. విద్యార్హతల ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 27వ తేదీన నిర్వహించే జాబ్ మేళా స్టాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు..

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*రేగొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త*



: అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ ఆర్.ప్రియాంక అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గోరి కొత్తపల్లి మండలంలోని కొ త్తపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో వెయ్యి రోజుల ప్రాముఖ్యత, ఇంట్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ, శిశీనీశి లోప పోషణను నివారించడం, ఉబకాయాన్ని తగ్గించడం నినాదాలతో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రమీల, భూదేవి, బేబీ, నర్మద, అనిత, రజిత, సుగుణమ్మ, శాంతమ్మ, కిశోర బాలికలు మేఘన, అక్షర, సాయి ప్రకృతి, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బైపీసీలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన కైలాపూర్ విద్యార్థిని

*. చిట్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:*



మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీవాణి ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాలలో స్టేట్ రెండో ర్యాంక్ సాధించి, మండల ఖ్యాతిని చాటింది. కైలాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీవాణి కొడంగల్ లోని తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదివింది. ఈరోజు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో 437/470 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని బోయిని శ్రీవాణిని కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలి.

*(ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్విని చేసుకోవాలని భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోటాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 27వ తేదీన నిర్బహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు.భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**పారదర్శకంగా జరుపాలి**
**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పొ, కె.వీరబ్రహ్మచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో3500 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితాను ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30లోపు మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్‌మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడుత కింద రూ.లక్ష విడుదల చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలనే మార్గదర్శకాలు ఉన్నందున ప్రతి మండలకేంద్రంలో ఇసుక అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. రూ.5లక్షల వరకు సబ్సిడి ఇస్తున్నందున అత్యంత నిరుపేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలన్నారు. సివిల్ ఇంజనీరింగ్ అత్యుత్తమ మార్కులు సాధించిన యువకులకు తాత్కాలిక ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామన్నారు. భూభారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద 4మండలాల్లో ముందస్తుగా అమలు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లాస్థాయి అధికారులపై అధికంగా ఉంటుందన్నారు. ఎల్‌ఆర్ఎస్ ధరఖాస్తుల క్రమబద్దీకరణ ప్రజలకు భారం కాకుండా 25శాతం రాయితీని అందించామని, దీనిని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామన్నారు. మరోక్కసారి పొడగింపు ఉండదని, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి ఆమోదం పొందిన ధరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్దీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, ఈఈ హౌసింగ్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు జయభేరి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్22,ప్రభాతవార్త:





రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మహబూబాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థులు జయభేరి సాదించారని కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ జీపిఏతో కళాశాలలో చేరిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులను సాదిస్తున్నారని ప్రభుత్వ కళాశాలలో విద్యతో పాటు, చక్కని క్రమశిక్షణ, క్రీడాసాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. తల్లి దండ్రులు ఈ విషయాలను గమనించి సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ కళాశాలలో మీ పిల్లలను చేర్పించి వారి ఉన్నతికి తోడ్పడాలని కోరారు. కళాశాలకు చెందిన తాటి అశ్విత బైపిసి విభాగంలో 977/1000, బోళ్ల సంధ్య ఎంపిహెచ్‌డబ్ల్యూ విభాగంలో 969/1000 సాదించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్22,ప్రభాతవార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని మండలంలోని బ్రహ్మణకొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అన్నారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం లాంటి అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని తల్లిదండ్రులు ఆదిశగా ఆలోచన చేసి తమతమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌనిక, సూర్యప్రకాష్, పవన్‌రాజ్, కృష్ణమూర్తి, ఉపేందర్, సూర్యతేజ, శంకర్, శృతి, పంచాయతీ సెక్రటరీ కుమార్, గ్రామస్థులు అక్బర్, అప్రోజ్, జనార్ధన్, మహేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలకు అవకాశం ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్22,ప్రభాతవార్త:

మావోయిస్టులపై కేంద్ర బలగాల ముట్టడిని తక్షణమే ఆపి వారితో శాంతి చర్చలకు అవకాశం ఇవ్వాలని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం పరిధిలోని కర్రెగుట్టను మావోయిస్టు అగ్రనేత హిడ్మాను చుట్టుముట్టిన కేంద్ర బలగాల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైన కేంద్రబలగాల దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. మధ్య భారతదేశంలో ఉన్న ఖనిజాలను వెలికితీయడాన్ని నెపంగా తీసుకొని కార్పోరేట్ సంస్థలకు ఆదివాసి భూములను అప్పగించేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందన్నారు. చత్తీస్‌ఘడ్, బస్తర్, అబుజ్మడ్, చర్ల వంటి ప్రాంతాల్లో ఆదివాసీలు మా గూడెం-మా రాజ్యం అనే నినాదంతో తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్నారన్నారు. ఇది ఏ పార్టీకి చెదిన ఉద్యమం కాదని, ప్రజల జీవన సమరమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం మోదీ, షా కగార్ పేరుతో ఆదివాసీలపై అప్రకటిత యుద్ధం నడిపిస్తుందని ఇది ఫాసిస్టు విధానాలకు ప్రతీక అన్నారు. ఆదివాసీలు కుల,మత విద్వేషాలకు దూరంగా ఉండేవారు, శాంతియుతంగా జీవించేవారని అలాంటి వారిపై సాయుధ దాడులు చేయడం ప్రభుత్వం అమానవీయ మానసికతకు నిదర్శనమన్నారు. వారు ఈ దేశ సంపదను కాపాడే వారని, పాలించాల్సిన బాధ్యత కేంద్రానికి ఉందని, అణిచివేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో బయ్యారం జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపులలో సత్తాచాటారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరంలోఎం.డి అంజుమ్ 752/1000, జీవన్ జ్యోతి 732/1000, బి.దేవేందర్ 728/1000, అలాగే మొదటి సంవత్సరంలో జి.సరస్వతి 328/440, జె.భవాని 297/470, ఈ.వాణి కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర రాజు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ జీపిఏతో కళాశాలలో చేరిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులను సాదిస్తున్నారని ప్రభుత్వ కళాశాలలో విద్యతో పాటు, చక్కని క్రమశిక్షణ, క్రీడాసాంస్కృతిక రంగాల్లో విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాలను గమనించి సకల సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ కళాశాలలో మీ పిల్లలను చేర్పించి వారి ఉన్నతికి తోడ్పడాలని కోరారు. కళాశాల ఫలితాల సందర్భంగా అధ్యాపకులను ప్రిన్సిపల్ అభినందించారు.

## ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు

కురవి,ఏప్రిల్22,ప్రభాతవార్త:



అసమానతలు లేని దోపిడి రహిత సమాజాన్ని ప్రపంచంలోనే మొదటగా స్థాపించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లెనిన్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లెనిన్ ఆలోచనా విధానాన్ని అమలు చేయడానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, పట్టణ కార్యదర్శి తురక రమేష్, రాంమూర్తి, వెంకన్న, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనే సిపిఐ ఎం.ఎల్ ఆవిర్భావ లక్ష్యం

బయ్యారం,ఏప్రిల్22,ప్రభాతవార్త:



సమసమాజ స్థాపనే సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి ఆవిర్భావ లక్ష్యం అని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఏప్రిల్ 22 సిపిఐ ఎం.ఎల్ ఆవిర్భావం, లేనిన్ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని వెంకట్రాంపురంలో సీనియర్ గ్రామకమిటి నాయకులు నందగిరి సత్యం జెండా ఆవిష్కరించారు. అనంతరం బండి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో వారు వారు మాట్లాడుతూ మార్క్సిజం, లేనినిజం మావో ఆలోచన విధానంతో 1969ఏప్రిల్22న సిపిఐ(ఎం.ఎల్)పార్టీగా ఆవిర్భవించి ప్రజాయుద్ధపంథా మార్గంలో పయనిస్తూ దేశంలో దున్నేవానికే భూమి కావాలని ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక అసమానతలు లేని నూతన సమాజం ఏర్పడాలని ఎందరో త్యాగధనులు, విప్లవ యోధులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. సామ్రాజ్యవాదులకు, కార్పోరేట్లకు, బహుళజాతి సంస్థలకు దేశంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కట్టబెట్టడానికి బూటకపు ఎన్‌కౌంటర్లతో ఆదివాసి ప్రజలను అమానుషంగా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థితిలో ప్రజలందరు సంఘటితంగా ఐక్యంగా ప్రజాయుద్ధ పంథా మార్గంలో సమరశీల పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లాల బిక్షం, బొల్లం సోమక్క, వెంకటమ్మ, నర్సింహరావు, సమ్మక్క, లక్ష్మి, రాజు, శీను, బిచ్చు, వీరయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కురవి,ఏప్రిల్22,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ అన్నారు. మంగళవారం కురవి మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్‌కుమార్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, అధికారులు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల విజయకేతనం

గార్ల , ఏప్రిల్22 ప్రభాతవార్త:





మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విద్యార్థిని టి.శ్రీజ 956మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచిందని కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి రాజకుమారి వెల్లడించి మాట్లాడుతు 2024-2025 విద్యాసంవత్సరానికి గాను మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్మీడియేట్ పరీక్షలకు గాను రాష్ట్రప్రభుత్వం మంగళవారం ఫలితాలను విడుదల చేశారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 91 మంది పరీక్షలకు హజరు కాగా 40మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 44 ఉత్తీర్ణ శాతం పొందినట్లు తెలి పారు. వారిలో ఎంపిసి గ్రూపులో టి.శ్రీజ 956/1000,కె.కృతజ్ఞత 868/1000, సిఈ సిలో వి.సాయి 898/1000, బైపిసి గ్రూపులో ఎం.రక్షిత 817/1000, ఎండి. సమీరా 809/1000, హెచ్ఈసి గ్రూపులో జె.నితిన్ 655/1000, ఎన్. అనూష 640/1000 మా ర్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారని పెర్కొన్నారు. ప్రథమ సంవత్సరానికి గాను బైపిసి గ్రూపులో బి.వినీల425/440, ఎం. మన్విత 374/440, ఎంపిసి గ్రూపులో బి.చిన్నారి 376/470, టి. రాజేశ్వరీబాయి 356/470, హెఈసీ గ్రూపులో డి. అఖిల 285/500 మార్కులు సాధించి ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపర్గా నిలిచారని తెలిపారు. కార్పోరేట్, ప్రవేటు కళాశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ధీటుగా ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలలో అర్హత, అనుభవం అంకితభావంతో బోధించే అద్యాపక బృందం కృషి ఉంటుందనే విద్యార్థులు రుజువు చేశారన్నారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు పట్టణాలకు వెళ్ళి అధికఫీజులు చెల్లించి వ్యయప్రయాసాలకు లోనుకాకుండా మన ప్రభుత్వ కళాశాలలో చేర్పించి బంగారు భవిష్యత్కు బాటలు వేయాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపి, విద్యార్థులను అభినందించి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో అద్యాపకులు, సిబ్బంది, తదితరులున్నారు.

# 20నుండి 25 మంది రైతులకు కూపన్లు ఇస్తున్నాం

నెల్లికుదురు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



వరిదాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రతి రోజు వడ్ల నాణ్యతను పరిశీలిస్తూ 20 నుండి 25 మంది రైతులకు కాంటాలు పెట్టె విదంగా కూపన్లు మంజూరి చేస్తున్నట్లు నెల్లికుదురు క్లస్టర్ ఏఈఓ వల్లంల ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్భంగా నెల్లికుదురు కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతూ...వరిదాన్యం ఇప్పటికే సగం వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిందని,మిగితా సగం వరిదాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యంను పరిశీలించి ఎప్పటికప్పుడు రైతులకు కూపన్లు ఇస్తున్నామన్నారు.అనంతరం నెల్లికుదురు పిఏసిఎస్ సిఈఓ బందారపు యాదగిరి మాట్లాడుతూ కూపన్లు వచ్చిన రైతులకు సంబందించిన దాన్యంను వెంటవెంటనే కాంటాలు పెట్టిస్తున్నామని,లోడింగ్ లారీలు వచ్చిన వెంటనే వరిదాన్యంను మాకు కేటాయించిన మిల్లులకు తరలించేందుకు సిద్దంగా ఉన్నామని,కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ మంచినీరు.టెంట్,రాత్రి విద్యుత్ లైట్లు వంటి అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం సిబ్బంది పులి నాగరాజు,తోట నవీన్తోపాటు పలువురు రైతులు మట్ట సురేష్రెడ్డి,కోల అనీల్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్కు ధాన్యం, పత్తి,మక్కలు తీసుకరావొద్దు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్22,ప్రభాతవార్త:

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు ధాన్యం, పత్తి, మక్కలు, అపరాల బస్తాలు అధికంగా వస్తుండడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున హమాలీలు, కూలీలు పనిచేయలేకపోతున్నందున కాంటాలు ఆలస్యం అవుతున్నాయని ఇట్టి విషయాన్ని రైతులు గమనించి మార్కెట్కు నేడు ధాన్యం, పత్తి, మక్కలు, అపరాలు తీసుకరావొద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మిర్చి మార్కెట్ యదావిదిగా కొనసాగుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి..

నర్మెట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపిడిఓ బోడపాటి అరవింద్చౌదరి కోరారు. మల్కాపేట ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు నాణ్యమైన విద్యతోపాటు ఉచితంగా పుస్తకాలు దుస్తులు భోజనంతోపాటుగా శారీరక వ్యాయామంలో భాగంగా క్రీడలు కూడా నిర్వహిస్తారని అన్నారు ప్రవేట్ బడులలో చదువు భారంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని అన్నారు మన ఊరు మనబడిని కాపాడుకుంటేనే మనుగడ కూడా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ అభ్యసించిన ఎందరో విద్యార్థులు మహనీయులుగా మారారని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలకు మరింత ఆదరణ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గంగరాజు కేశవరావు ఉపాధ్యాయులు ఏపీపీ చైర్మన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకు జాబితాలో నిలిచిన గార్ల చిన్నారి హారిక

గార్ల, ఏప్రిల్22 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన శీలంశెట్టి ప్రవీన్కుమార్ మమత దంపతుల కుమార్తె శీలంశెట్టి హారిక బైపిసి గ్రూపులో 988/1000 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులో నిలిచింది. ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూపు చదువుకుంటు 988మార్కులు సాధించి కళాశాలలో మూడవ స్థానంలో నిలిచింది. జిల్లా, రాష్ట్రస్థాయిలో అర్హత సాధించినందుకు గాను తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.3జీపిఏ గ్రేడు సాధించి విద్యాలయం టాపర్ జాబితా చేరి అదేవిధంగా కళాశాలలో కూడ జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకు జాబితా చేరడం గర్వంగా ఉందని విద్యాలయం కరస్పాండెంట్ సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తు అభినందనలు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జికి ఘనసన్మానం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్22,ప్రభాతవార్త:



జిల్లా సీనియర్ సివిల్ జడ్జిగా సురేష్ విధులు నిర్వహించి బదిలీపై హైద్రాబాద్కు వెళ్తున్న సందర్భంగా మంగళవారం న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎం.క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయశాఖ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పొలెపల్లి శ్రీనివాస్, సీనియర్ సూపరింటెండెంట్ కె.నర్సింహామూర్తి, శైలజ, సంతోష్, అనిల్కుమార్, వెంకన్న, శ్రీనివాస్, అమరేందర్, సదానందం, కళ్యాణ్, రవీందర్, స్వరూపారాణి, మోబిన్, వీరలక్ష్మి, రమాదేవి, భవాని, య్యూస్నీ, రుచిత, స్వాతి, భార్గవి, చైతన్య, ప్రియ, కీర్తన, రమాదేవి, మహాలక్ష్మి, రిజ్వానా, కౌశిక్, భవానిలు సీనియర్ సివిల్ జడ్జిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా టిఎన్ సిపిఎస్ఇయు రాష్ట్ర కార్యదర్శి షేక్ మోబిన్ అహ్మద్, సిపిఎస్ ఉద్యోగుల తరుపున సన్మానించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ ఓపిఎస్ కోసం పోరాటం చేసి సాధించాల్సిన అవసరం ఉందని, పాత పెన్షన్ విధానం ఉద్యోగి యొక్క ఆర్థిక, సామాజిక ఆరోగ్య భద్రత అన్నారు.

# తొర్రూరు వార్త

## అనారోగ్యంతో రేషన్డీలర్ మృతి

మరిపెడ,ఏప్రిల్22,ప్రభాతవార్త:



మండలంలోని తానం చెర్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ తాటి వెంకట నర్సయ్య గత కొంతకా లంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మండల రేషన్డీలర్ల సంఘం అధ్యక్షుడు అనంతగిరి వెంకన్న ఆధ్వర్యంలో వెంకటనర్సయ్య భౌతికకాయానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్డీలర్లు నర్సింహరావు, మల్లయ్య, రాము, శ్రీను, అన్వర్, వెంకన్న, శేషయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

మరిపెడ,ఏప్రిల్22,ప్రభాతవార్త:




మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అక్తర్ ఆధ్వర్యంలో 2024-25సంవత్సర వార్షికోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థిని విద్యార్థులు రకరకాల ఆటపాటలతో అలరించారు. ఆటపాటల్లో, చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ ప్రధానం చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడు తున్న మాసబత్తిని సతీష్, పాటశాల మాజీ చైర్మన్ గండి విష్ణు, బాల కృష్ణను ఘనంగా షీల్డ్, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతు మహిళ మృతి

గార్ల, ఏప్రిల్22 ప్రభాతవార్త:

మానసిక స్థితి సరిగా లేక గ్యాస్స్టవ్ వద్ద ప్రమాదవశాత్తు నిప్పుఅంటుకొని హైదరాబాద్లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాద సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్పాష తెలిపిన వివరాల ప్రకారం గార్ల జీవంచిపల్లికి చెందిన జంద్యాల వసంత(34) గత 5సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేకపోవడం, ఈనెల10వ తేదిన ఉదయం ఇంట్లో వంటచేస్తున్న క్రమంలో గ్యాస్స్టవ్ను తనువేసుకున్న నైటితో తుడిచే క్రమంలో ప్రమాదవశాత్తు మంటతగిలి శరీరానికి అంటుకుందని, దీంతో కుటుంబ సభ్యులు మంటను ఆర్పి హుటాహుటీనా హైదరాబాద్కు తరలించి ఓ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతు మృతి చెందినట్లు మృతురాలి తల్లి దుద్దిల్ల జయమ్మ ధరఖాస్తులో పెర్కొంటు పోలీస్స్టేషన్లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బోనస్ ప్రభావంతో పెరిగిన వరిసాగు

## ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులు సాగు చేసే సన్నరకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా అందజేసిన క్రమంలో ఈ రబీ సీజన్‌లో వరిసాగు పెరిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గూడూరులో వసుంధర గ్రామైక్యసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనస్ ప్రభావం వల్ల వానాకాలం సాగు కన్నా యాసంగి సాగు ఐదు నుండి పది శాతం పెరిగిందని, రైతులు సన్నాల సాగుకు ఉత్సాహంగా ముందుకొచ్చారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో వెసులుబాటు ఉన్న ప్రతి చోట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు కలెక్టర్‌తో మాట్లాడి ప్రతిపాదించడం జరిగిందన్నారు. వానాకాలం పంట మాదిరిగానే యాసంగిలో పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే ఖరీదు చేసి రైతులకు గిట్టుబాటుధర కల్పించి యదావిధిగా బోనస్ అందజేస్తామన్నారు. ఇందరమ్మ ఇళ్ల కొరకు లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ శ్రేణులు ఎలాంటి అయోమయానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ మార్గదర్శనాల ప్రకారమే ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరవుతాయన్నారు. రెండు, మూడు దశల్లో అందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో డిఎఓ విజయనిర్మల, ఎడిఎ శ్రీనివాసరావు, ఎవో అబ్దుల్‌మాలిక్, ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి రమేష్, విఓ ప్రతినిధులు నూకల సునిత, సమ్మెట ఎల్లమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, చంటి స్వామి, నరేష్‌రెడ్డిలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# తరగతి గదులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో పిఎం శ్రీ పథకం కింద మంజూరైన తరగతి గదుల నిర్మాణాలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ మంగళవారం శంకుస్థాపన చేసారు. గత సంవత్సరం ఈ పాఠశాల పిఎంశ్రీ కింద ఎంపిక కాగా పాఠశాల ప్రాంగణంలో కొత్తగా రూ.54 లక్షల అంచనా వ్యయంతో మూడు తరగతి గదులు, ఒక సైన్స్ ల్యాబ్ గదుల నిర్మాణాలు మంజూరయ్యాయి. ఈ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డిఇఓ రవీందర్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు అరుణ్‌కుమార్, రాజ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



# టాపర్‌గా ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కె చరణ్య మండల టాపర్‌గా నిలిచింది. గత మాసంలో నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో గూడూరు జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంగా పరీక్షలకు హాజరైన వారిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారు. స్థానిక ప్రభుత్వ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో 61 మందికి గాను 44 మంది, ద్వితీయ సంవత్సరంలో 59 మందికి గాను 53 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పరుశురాములు తెలిపారు. ఇందులో బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె చరణ్య 974 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని, ఎంపిసి ప్రథమ సంవత్సరంలో ఆర్ స్వింకిత, ఎండి సల్మాన్‌లు కళాశాల టాపర్లుగా నిలిచారని ఆయన తెలిపారు. అదేవిధంగా



మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకుల కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో 34 మందికి గాను 31 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 33 మందికి అందరు ఉత్తీర్ణులైనట్లు ఎస్ఓ సునిత తెలిపారు. కళాశాల టాపర్లుగా బి మంజుల, కె అక్షితలు నిలిచినట్లు తెలిపారు. మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల కళాశాల నుండి ప్రథమ సంవత్సరంలో 51 మందికి 48 మంది ఉత్తీర్ణులు కాగా ద్వితీయ సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ హేమంత్‌నాయక్ తెలిపారు. ఇందులో ఎంపిసి నుండి బి గోపి, బైపెసి నుండి ఇ రాంచంద్‌లు కళాశాల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు గ్రానైట్ సంస్థ వితరణ

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు మిడ్‌వెస్ట్ గ్రానైట్ సంస్థ ఆధ్వర్యంలో ఒక కంప్యూటర్‌తో పాటు తరగతి గదుల్లో బెంచీలు ఏర్పాటు చేసారు. ఈమేరకు మంగళవారం ఆ వస్తువులను పాఠశాల హెచ్‌ఎంకు అప్పగించారు. తరగతి గదుల్లో విద్యార్థుల అవసరాల కోసం 20 డుయల్ డెస్క్ బెంచీలు, డిజిటల్ విద్యాభ్యాసానికి ఒక కంప్యూటర్‌ను విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రానైట్ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాకయ్య, గ్రానైట్ సంస్థ మైన్స్ మేనేజర్ వినయేందర్‌రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ మల్లయ్య, హెచ్‌ఆర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు కుసుమకుమారి, సాయికుమార్, రవీందర్, రాజు, సుస్మిత పాల్గొన్నారు.



# అక్షరాభ్యాసం..అన్న ప్రాశనలు

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గూడూరు ఐసిడిఎస్ సెక్టార్ స్థాయిలో మంగళవారం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు గూడూరు అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు చేసారు. చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. శిశువు జన్మించిననాటి నుండి వెయ్యి దినాల ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించారు. పోషక విలువలు గల సిరి ధాన్యాలను (మిల్లెట్స్) లోగో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, వైద్యాధికారి వసుంధర, హెచ్‌ఎం మల్లయ్య, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, సునిత, అనిత, రామక్క, యాకలక్ష్మి, ఉమ, సువర్ణ పాల్గొన్నా






# న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లెనిన్ జయంతి

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం లెనిన్ 145వ జయంతిని, పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈమేరకు మండలంలోని బొద్దుగొండ, కొల్లాపురం, సురేష్‌నగర్, మట్టెవాడ, మచ్చర్ల గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా నాయకులు పార్టీ గద్దెల వద్ద జెండాలను ఎగురవేసారు. పీడిత వ్యవస్థను నిర్మూలించడమే ధ్యేయంగా న్యూడెమోక్రసీ పని చేస్తున్నదన్నారు. పేదరిక నిర్మూలనకు విప్లవ శక్తులన్నీ ఏకమై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అచ్చన్న, గజ్జి లింగన్న, శ్రీశైలం, నర్సయ్య, వజ్జన్న, వెంకన్న, రామనాథం, సమ్మయ్య, యాకన్న పాల్గొన్నారు.



# భూపతిపేట హెచ్‌ఎంగా కృష్ణమూర్తి

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

మండలంలోని భూపతిపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎంగా అదే పాఠశాలలో ఎస్‌ఎగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చింతనూరి కృష్ణమూర్తి మంగళవారం భాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన హెచ్‌ఎం బదిలీపై వెళ్లిపోగా ఆ స్థానంలో కృష్ణమూర్తిని నియమించినట్లు ఎమ్యీఓ రవికుమార్, కాంప్లెక్స్ హెచ్‌ఎం సదాశివ తెలిపారు. ఈ సందర్భంగా వీరిద్దరితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కొత్తగా హెచ్‌ఎం భాధ్యతలు చేపట్టిన కృష్ణమూర్తిని శాలువాతో సత్కరించి అభినందించారు.




# భాధ్యతలు చేపట్టిన తహసిల్దార్

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*



గూడూరు తహసిల్దార్‌గా నూతనంగా బదిలీపై వచ్చిన కె చంద్రరాజేశ్వర్‌రావు మంగళవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ తహసిల్దార్‌గా పని చేసిన ఎస్ శ్వేత కురవి మండల తహసిల్దార్‌గా బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో దంతాలపల్లి నుండి బదిలీపై వచ్చిన చంద్రరాజేశ్వర్‌రావు విధుల్లో చేరి భాధ్యతలు స్వీకరించారు.

# బొద్దుగొండ వద్ద మిర్చిలోడ్ లారీ బోల్తా

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ వద్ద జాతీయ రహదారిపై మిర్చి లోడ్‌తో వెళుతున్న లారీ ఒకటి బోల్తా కొట్టిన సంఘటన సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగింది. బొద్దుగొండ గ్రామ సమీపంలో మహబూబాబాద్ వైపు వెళ్లే వైపు జాతీయ రహదారిపై అసంపూర్తి పనుల కారణంగా అక్కడ రోడ్డు గుంతలమయంగా మారింది. కాగా సోమవారం రాత్రి మహబూబాబాద్ వైపుగా మిర్చిలోడ్‌తో వెళుతున్న లారీ ఆ ప్రాంతలో అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. లారీ ధ్వంసం కాగా ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు: 2 కోట్ల తో తక్షణమే పనులు ప్రారంభం,

## ప్రజల ప్రాణాలు విలువైనవి, వాటిని కాపాడుకుంటాం.... ఎమ్మెల్యే నాగరాజు.

*హసన్ పర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా, మూల మలుపులు ఎక్కువగా ఉండటం వలన జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించుటకు స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నడుం బిగించాడు. ఈ మధ్యకాలంలో అనేక మంది యువకులు ఈ మార్గంలో ప్రమాదవశాత్తు చనిపోవడం ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే తక్షణమే నివారణ చర్యలు చేపట్టుటకు కార్పొరేషన్ , ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ సమన్వయంతో మంగళవారం ప్రమాదం జరిగే స్థలాలను పరిశీలించాడు. తాను గెలిచినప్పటి నుంచి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇట్టి సమస్యను తన దృష్టికి తీసుకురావడం, ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది పిల్లలు చనిపోవడం తనను కలిసి వేసిందని దీంతో ఎలాగైనా ఈ ప్రమాదాలను ఆపాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహకారంతో రెండు కోట్ల రూపాయలతో తాత్కాలిక పనులను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపాడు . మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, నేషనల్ హైవే, పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్, అధికారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వయంగా పర్యవేక్షి ంచి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారిలోని నల్లగట్టు గుట్ట, పాత సినిమా టాకీస్, కట్టకోత మిషన్, పెద్ద చెరువు కట్ట సమీపంతో పాటు సీతంపేట క్రాస్ రోడ్ ప్రాంతాలలో నిత్యం తరచూ రోడ్డు ప్రమాదంలో జరుగుతూ చాలావరకు మరణిస్తున్నారనీ ఈ రోడ్డు మార్గంలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు లేకపోవడమే ప్రమాదాల కారణమని ఎమ్మెల్యే నాగరాజు దృష్టి సారించి ప్రభుత్వానికి ప్రతిపాదన పెట్టి 2 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్డు వెడల్పు , సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపాడు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజానికం హర్షం వ్యక్తం చేసి ,నాయకులకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు......

అభివృద్ధి కమిటీ పేరుతో ప్రజల్ని మోసం చేయొద్దు.....

గత పాలకులు 10సం. లుగా ఎన్నో ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దూర దృష్టితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొస్తే బీజేపీ బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి కమిటీ పేరుతో మేము తీసుకొచ్చామని చెప్పుకోవడం చాలా సిగ్గు చేటు అన్నారు. సీతంపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు 10 ఏప్రిల్ రోజున రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.. ఆ సన్నివేశం చూసినా అనంతరం, ఏప్రిల్ 11 రోజున రెండు కోట్ల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగింది. ఎలాంటి అభివృద్ధి అయినా చేయుటకు తాను, తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎవరైనా నేరుగా గాని, టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా గాని తన దృష్టికి తీసుకురావాలని కోరాడు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి ,పెద్దమ్మ నరసింహ రాములు, వెంకటస్వామి, గొర్రె కిరణ్, మేకల ఆనంద్, వేల్పుల సంపత్, సతీష్, పల్లపు అనూష, పెద్దమ్మ సురేష్, శశి, శీలం రమేష్, అయ్యాల రాంరెడ్డి, మండల, డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ ఫలితాలలో వై బ్రాంట్ అకాడమీ ప్రభంజనం

## అకాడమీ చైర్మన్ సిరంగి శ్రీనివాస్

*ఏప్రిల్ 22, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

మార్చి 2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండ లోని వై బ్రాంట్ అకాడమీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని వై బ్రాంట్ అకాడమీ చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద విద్యార్థుల కోసం కోట రాజస్థాన్ వారి వై బ్రాంట్ అకాడమీ వరంగల్ లో స్థాపించడం జరిగిందని తెలియజేస్తూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం విడుదల చేసిన మార్చి 2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో వైబ్రాంట్ అకాడమీ విద్యార్థులు అత్యధికంగా ప్రథమ ఫలితాలు సాధించారని ఇలాంటి ఫలితాలు అకాడమీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వై బ్రాంట్ అకాడమీ మొదటి నుండి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ మరియు ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రాం, మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ప్రథమ ఫలితాలు ఇంటర్మీడియట్ లో సాధించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ఎంపీసీలో వి. సాయి చంద్ర 467 మార్కులు, ఎన్. నిహాల్ 467 మార్కులు, పి మహర్ష 467, మార్కులు వి. జాహ్నవి 466 మార్కులు, ఎం. రామ్ చరణ్ 466 మార్కులు, ఎం. కార్తీక్ రెడ్డి 466 మార్కులు, బైపీసీలో బి వినాయక్ 435 మార్కులు, బి. హర్షిత 431 మార్కులు, కే. సాయి 431 మార్కులు సాధించారని వారిని అభినందించామని అన్నారు. అలాగే వీరితోపాటు 85 మంది విద్యార్థులు ఎంపీసీలో 400కు పైగా మార్కులు సాధించారని, బైపీసీలో 15 మంది విద్యార్థులు 350 మార్కులు లకు పైగా సాధించారని అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతరం పర్యవేక్షణ, యోగ మరియు మోటివేషన్ తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకోవడం వలననే ఈ ఫలితాలు సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వై బ్రాంట్ అకాడమీ ప్రిన్సిపాల్ టీ. శేషు కుమార్, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జి. రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మడి, అధ్యాపక బృందం బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో రైతుకు మేలు.

## ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు.

*మంగపేట ఏప్రిల్ 22, ప్రభాత వార్త.*

సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాంరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కగత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించు కోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి ్క, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జీ, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి ్క, షాది ముభారాక్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా భూసమస్యలకు పరిష్కారం

## ఇదొక సులభతర, పారదర్శక, వికేంద్రీకరణ ప్రక్రియ

## అవగాహన సదస్సులో కలెక్టర్, ఎమ్మెల్యే

*గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త*

ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న భూభారతి చట్టం ద్వారా గ్రామాలలో నెలకొని ఉన్న అన్ని రకాల భూసమస్యలకు పరిష్కారం లభించబోతున్నదని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మండలంలోని భూపతిపేట రైతువేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మురళీనాయక్‌తో కలిసి పాల్గొని ఆయన మాట్లాడారు. భూభారతి చట్టం ఒక సులభతరమైన, పారదర్శక, వికేంద్రీకరణ ప్రక్రియ అని, అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యలను జిల్లాస్థాయిలోనే అధికారులు పరిష్కరించే అవకాశం ఉందని అన్నారు. ఇదొక విప్లవాత్మకమైన మార్పుగా ఆయన అభివర్ణించారు. ఈ భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ స్థాయి వరకు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేసే అవకాశం లభించనున్నదన్నారు. గతంలో ఈ వెసులుబాటు లేకుండా ఉండేదని, తమ సమస్యల పరిష్కారం కొరకు కోర్టులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఇప్పుడు ఆ ఇబ్బందులు ఏమీ ఉండబోవని, గ్రామసభల్లో లేదా నేరుగా రైతుల నుండి అందిన ధరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి, హద్దులు నిర్ణయించడం జరుగుతుందన్నారు. చిన్నిచిన్న సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కారమవుతాయన్నారు. త్వరలో గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థ కూడా రానున్నందున ఈ చట్టం ద్వారా రైతులకు మరింత లబ్ధి చేకూరే అవకాశం ఉందన్నారు. తమ భూసమస్యలపై కిందిస్థాయిలో న్యాయం జరగని రైతులు ఈ చట్టం ద్వారా డివిజన్, జిల్లా స్థాయి అధికారులకు అప్పీల్ చేసుకునే అవకాశం లభించనున్నదన్నారు. అప్పీళ్లు స్వీకరించిన అధికారులు అందుకు విధించిన నిర్థిష్ట గడువులోగా ఆ సమస్యలకు పరిష్కారం చూపాల్సిన భాధ్యతను ఈ చట్టం అధికారులపై పెట్టిందన్నారు. దీంతో రైతుల ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండే అవకాశం ఉండబోదన్నారు. త్వరలో ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేసి భూసమస్యలపై ఫిర్యాదులు స్వీకరిస్తామని, చట్టంలో రూపొందించిన ప్రకారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం సిద్దంగా ఉందని కలెక్టర్ అన్నారు.

**కాంగ్రెస్‌కు అధికారం 'ధరణి' పుణ్యమే: ఎమ్మెల్యే మురళీనాయక్**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ధరణి కార్యక్రమమే కారణమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ధరణి లేకుంటే కాంగ్రెస్ అధికారంలోకి రాకపోయేదని కూడా ఆయన అన్నారు. మండలంలోని భూపతిపేట రైతువేదిక భవనంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి ద్వారా ఆ పార్టీ వారు అనేక అవకతవకలకు పాల్పడి అసలైన రైతులెందరికో అన్యాయం చేసారన్నారు. తాను కూడా ధరణి భాధితుడినేనన్నారు. తనకున్న ఐదెకరాల భూమిని ధరణి పోర్టల్ ద్వారా వేరేవాళ్లు వారి పేరుమీదికి మార్చుకున్నారని, తనకు రైతుబంధు రాకపోవడంతో ఈ వ్యవహారం బయటపడిందని అన్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ధరణిని అడ్డుపెట్టుకొని ఎంతోమంది భూములను అక్రమంగా తమ పేర్లమీదకు మార్చుకొని రైతుబంధు ద్వారా పదేళ్లు లబ్ధిపొందారని, ఇదేమీ తెలియని అమాయక రైతులు ఎంతో నష్టపోయారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేసే ప్రక్రియ ప్రారంభించి దాని స్థానంలో రైతులకు అన్ని విధాలుగా లాభం జరిగే భూభారతి చట్టాన్ని రూపొందించిందని, దాని అమలు దిశగా ఇంకా కసరత్తు జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలోని ములుగు, మధిర, కామారెడ్డి, కొడంగల్ మండలాలను పైలట్ మండలాలుగా గుర్తించి అక్కడ ఈ చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతున్నారని, మిగతా ప్రాంతాల్లో ఈ చట్టంపై అవగాహన కలిగించేందుకు ఇలాంటి సదస్సుల ద్వారా ప్రయత్నం చేయడం జరుగుతున్నదన్నారు. భూభారతి చట్టం ద్వారా 2014కు ముందు రెవెన్యూ రికార్డులలో ఎవరి పేర్లమీదనైతే భూములు ఉన్నాయో వారి పేర్లనే తిరిగి రికార్డులలో చేర్చడం జరుగుతుందన్నారు. మానుకోట నియోజకవర్గంలో గూడూరు, కేసముద్రం మండలాల్లో ధరణికి సంబంధించిన భూసమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మండలంలోని సీతానాగారం గ్రామ శివారులో ఉన్న భూసమస్యల గురించి సిఎం ధృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం లభించే దిశగా కృషి చేస్తానన్నారు. నిజమైన హక్కుదారుడైన రైతుకు లబ్ధి చేకూర్చడమే భూభరతి చట్టం లక్ష్యమని, దీనిని అమలు చేస్తున్న సిఎంకు రైతులందరు రుణపడి ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మాచారి, ఆర్డీఓ కృష్ణవేణి, డిఎఓ విజయనిర్మల, ఎడిఎ శ్రీనివాసరావు, తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌రావు, ఎంపిడిఓ వీరస్వామి, వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు అవసరం



నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

వేసవి కాలంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణకుమారి అన్నారు. నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో మంగళవారం దుర్గా ఫర్టిలైజర్ యజమాని వరంగంటి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయగా పంచాయతీ కార్యదర్శి శ్రావణ్కుమార్ దాత, ప్రవీణ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అవసరానికి అనుగుణంగా నీటిని వృదా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు మాజీ వార్డు సభ్యులు ఉప్పుల రాజు, గ్రామస్తులు బాసబోయిన రాజు, బయ్య నవీన్, రాజు, సయ్యద్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం



నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మే డే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఏఐఎఫ్టియు(న్యూ) తెలంగాణ అధ్యక్షులు మోడెం మల్లేషం అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్టియు(న్యూ) వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం బొల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నర్సంపేటలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం అన్న విధానాన్ని కార్మిక వర్గం రూపొందించుకొని దాని సాధన కోసం పోరాడి అమలులోకి తెచ్చుకున్నదని భారత దేశంలో బడా పెట్టుబడిదారులు 8 పని గంటలు చాలడం లేదని- ఉత్పత్తిని పెంచాలంటే అంతకన్నా ఎక్కువ గంటలు పని చేయాలని అందుకోసం చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వారు కోరిందే తడువుగా దోపిడి వర్గాల ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా చట్టాల రూపకల్పనకు పూనుకున్నాయన్నారు. భూస్వాములకు దేశ సంపదనంతా దారాదత్తం చేయడానికి పాలకులు వివిధ చట్టాలు చేస్తున్నారని గ్రహించాలని మేడే సందర్భంగా శ్రమజీవులు అందరం ఏకతాటిపై నిలబడుదామని, కార్మిక వర్గం ఐక్యంగా నిలబడి పోరాడుదామని వాడవాడల మేడే దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రొట్టె శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, యాకన్న, మంద మల్లయ్య, జనార్దన్, బొల్లెన రమేష్, గద్దం శ్రీనివాస్, ఈర్ల రాజు, పోషన్న, వెంకటేశ్వర్లు, లింగన్న, సదానందం, మేక రాజయ్య కొలిపాక మొగిలి గాదం రవికుమార్, భద్రు, ఐలయ్య, చందర్, యాకన్న, సాంబయ్య, రాజు, రవి, ఏకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు ఏప్రిల్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీసీతారామ ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచే సియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదం డ రామాలయంలో హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితర ణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మో హన కృష్ణమా చార్యులు,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిర ణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు చీమలదండులా తరళివెళ్లాలి



చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

బిఆర్ఎస్ విజయోత్సవ సభకు కనివిని ఎరుగని రీతిలో కార్యకర్తలు అభిమానులు చీమల దండులాగా తరళివెళ్లాలని మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. 27 మహాసభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జోజిపేట, నారాయణతండ గ్రామాల్లో మంగళవారం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పునాది అన్నారు. వారందరిని ఎల్లప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ మేరకు సకాలంలో బహిరంగ సభకు తరళివెళ్లి విజయవంతం చేయాలన్నారు. అదే గ్రామంలో వివాహ వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, నాయకులు అనుముల కుమారస్వామి, బోడ మురళినాయక్, అంద్ర విజయరాణి, బాలజోజి, కుసుమ నరేందర్ పాల్గొన్నారు.

## 25న మాదన్నపేటలో అమరవీరుల సంస్మరణ సభ

నర్సంపేట, ఏప్రిల్, 22, ప్రభాతవార్త



ఈ నెల 25న మద న్నపేటలో అమరవీరుల సంస్మర ణ సభ నిర్వహించ నున్నట్లు ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి తెలిపారు. మండలంలోని మాద న్నపేటలో అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వరంగల్ జిల్లాలో ఉప్పెనల ఉదృతమైన ప్రజాపోరాటాలను చూపిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు, ప్రజా కంటకులు, పీడిత ప్రజా ఉద్యమాలపై కక్షకట్టి సాగించిన మారణహోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు. కష్టజీవుల రాజ్యస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బాంధాలను దాడులను, పోలీసు చిత్రహింసలను ఎదుర్కొని సుదర్ఘ పోరాటలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన అందరిని స్మరిస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని ప్రజలు వేలాదిగా తరళివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర నాయకులు ప్రసంగాలు, ప్రజానాట్యమండలి కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కేశెట్టి సదానందం, కర్నె సాంబయ్య, అనుమాల రమేష్, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం



నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని పర్యావరణవేత్త ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, హెడ్మాస్టర్ మంగ్య నాయక్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని రాజుపేట గ్రామంలో బాయ్స్ హైస్కూల్లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అనేది మనకు తెలిసిందే అని అన్నారు. భూమిని రక్షించడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి భూమిపై నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సమస్త మానవాళికి భూమిని రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండటానికి మొక్కలు నాటడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్‌ను అరికట్టి మానవ మనుగడకు ఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మెట సురేష్, బిక్షపతి, నళిని, వీరన్న, సురేందర్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

దళితులకు ప్రభుత్వాలు ఇచ్చినటువంటి అసైన్డ్ భూములను ఆక్రమించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సర్వే చేపట్టి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971లో దళితుల కోసం ఫార్మింగ్ సొసైటి ద్వారా భూమి ఇచ్చిందన్నారు. అలాంటి వాటిని కొంత మంది దళారులు అన్యాక్రాంతం చేశారన్నారు. చెన్నారావుపేటలోని నెంబర్ వన్‌కాలనితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓడేటి దయాకర్, మండల నాయకులు ఎర్ర సాయిచంద్, పోచయ్య, శంకర్, నిర్మళ, భూపాల్‌రెడ్డి, రమేష్, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

నెక్కొండ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నెక్కొండ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 27న వరంగల్‌లో ఎల్కతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు ఇంటికొక్కరు తరళిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ నెక్కొండ సొసైటి చైర్మన్లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఈదునూరి యాకయ్య, కలిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడా పక్షోత్సవాలు



నల్లబెల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పోషణ పక్వాడా పక్షోత్స వాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ స్థాయిలో పోషణ ప్రతిజ్ఞ సమావేశం ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలకు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, ప్రీస్కూల్ విద్యార్థులకు అనేక సూచనలు చేసే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సూపర్‌వైజర్ అరుణ పేర్కొన్నారు. మేడపల్లి ప్రభుత్వ వైద్యాధికారి జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలలో మానసిక సంతులత ఆరోగ్య శిశువు జననం కోసం సలహాలు సూచనలను చేసినట్లు ఆమె తెలిపారు. ఆయుష్‌డాక్టర్ విజయలక్ష్మి గర్భిణీస్త్రీలు సుఃఖప్రసవాల కోసం సూచించిన వ్యాయామాలు చేయాలని ఆమె అవగాహన కలిగించారు. బాలలు, చిన్ననాటి నుండి పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వయసు పెరుగుదలకు దోహదన పడటంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వారు తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే తర్రి ముర్రుపాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఇస్తూ ఆ తర్వాత అనుబంధ ఆహారాన్ని సరైన నాణ్యత ప్రమాణాలతో తినిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కనకలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కస్తూరి, పద్మావతి, పూలమ్మ, ఆరోగ్య సిబ్బంది, అనురాధ, అనిత, ఆశా కార్యకర్తలు లలిత, ప్రేమలత, జయ, సుకన్య, తల్లులు, కిషోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులపై దాడి చేసిన వారిఅరెస్టు

బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

ఆర్టీసీ ఉద్యోగులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టుచేసి కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు సిఐ అబ్బయ్య తెలిపారు. మంగళవారం



మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి జనగామ ఆర్టీసీ డిపో బస్సు జనగామ నుంచి చేర్యాలకు వెళ్తుండగా బచ్చన్నపేట బస్టాండ్లో నిలిపారు. వాహనదారులు గొల్లూరి ప్రదీప్, పైండ్ల బాలకృష్ణ, కర్రె మహేష్, సందుపట్ల మల్లేష్ కలిసి ఆర్టీసీ డ్రైవర్లు లింగం, అలీ, కండక్టర్ శ్రీధర్లపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచి పరారిలో ఉండగా, పక్కా సమాచారం ప్రకారం నిందితులను ఎస్ఐ హమీద్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరిలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే సహించేది లేదని, చట్టరీత్య కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టాపర్లుగా నిలిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

నర్మెట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమలో 61మంది గాను 47మంది ఉత్తీర్ణతతో 77శాతం నమోదు కాగా, ద్వితీయ



సంవత్సరంలో 79మంది గాను 68మంది ఉత్తీర్ణులతో 86శాతం ఉత్తీర్ణులైనరు. హారిక బైపిసి 942మార్కులతో ప్రథమ స్థానం మండల్ టాపర్గా నిలిచింది. జే.శ్రీజ ఎంపీసీ 929 మండలంలో ద్వితీయ స్థానం, ఏ. రత్నశ్రీ ఎంపీసీ 927మార్కులతో మొదటి స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ మల్లేశం తెలిపారు. మోడల్ స్కూల్ నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం 89మందికి 66 మంది ఉత్తీర్ణులతో 74శాతం, ద్వితీయ సంవత్సరంలో 91మంది గాను 74మంది ఉత్తీర్ణతతో 81శాతం ఉత్తీర్ణతతో నిలిచారు. స్మిత ఎంపీసి 936, కే శ్రీలేఖ బైపిసి 936 మార్కులతో మండల సెకండ్ టాపర్లుగా గా నిలిచారని ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు.

## క్రీడలు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారుల తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాకు విచ్చేసిప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ కు తొలిసారిగా విచ్చేయగా వారికి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .తదుపరిజగిత్యాల పట్టణంలో గీత విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఆద్వర్యం లో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 కార్యక్రమంలో పాల్గొనీ ,క్రీడాకారులను పరిచయం చేసుకొని,టాస్ వేసి క్రీడలను ప్రారంభించివిప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,గిరినాగభూషణం,నాయకులు అరవింద్,ఆరుముల్ల పవన్,మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,తిరుపతి,అరవింద్,రాజేశం, నాయకులు, క్రీడా కారులు,తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ

రఘునాథపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

చరిత్రలో నిలిచి పోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకులకుమార్ అన్నారు. మంగళవారం



మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడన్నారు. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కాంగ్రెస్ విస్మరించిందని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, గులాబీ సైనికులు ప్రతీగడప గడపకు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలం నుండి 5వేలకు పైగా జనాలు సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, మండల కోఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంత యాకస్వామి గౌడ్,నాయకులు గూడ కిరణ్, బండి కుమార్, కుర్ర కమలాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాలరాజు, రాజేందర్ నాయక్, సీనద్రి, బాల్నే పర్శరాములు, ముప్పిడి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## గాలి బీభత్సానికి రైతు వేదిక అతలాకుతలం

రఘునాథపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



అకాల వర్షం, గాలి బీభత్సంతో రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ రైతువేదిక గాలివాన బీభత్సంతో పైకప్పు రేకులు ఎగసిపడ్డాయి. దీంతోపాటు అకాల వర్షంతో సుమారు 40 ఎకరాలు వరిపంట నేలరాలింది. దీంతో రైతులు లబో దీబోమంటున్నారు. అధికారులు పంటనష్టం అంచనా వేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజా ఉద్యమాలకు పదును పెడతాం

### - సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

మే ఒకటో తారీకు నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణ కేంద్రంలోని అన్ని వార్డ్ లలో సిపిఎం సిఐటియు జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరూ పాల్గొని మేడే ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం జనగామ పట్టణ కార్యాలయంలో జనగామశాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం జనగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా. కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజాఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పురుడు పోసిన జనగామ కేంద్రం కాబట్టి మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రచార వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ఈ మేడే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఈ ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ ఎర్రజెండా చేత పట్టుకొని నైజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా నినాదాలు చేస్తూ. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్నారని. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారాలు వేస్తున్నారని. రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం. దళితులకు. గిరిజనులకు రక్షణ లేకుండా కేంద్ర ప్రభుత్వం పాలన నిరసిస్తూ దేశవ్యాప్తంగా మేడే కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య బొట్ల శ్రావణ్ రామకృష్ణమూర్తి ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్, గంగరబోయిన మల్లేష్ రాజ్ మేడ ఆనందం మాదాసు సుధాకర్ బాలస్వామి కర్ణాకర్ బూడిద అంజమ్మ పద్మ మమత వరలక్ష్మి రేణుక తదితరులు. పాల్గొన్నారు.



## ఫలించిన కడియం కృషి

### - బొమ్మకూర్ ఎడమ కాల్వకు మోక్షం

### - రైతులను ఒప్పించి పనులు ప్రారంభం

రఘునాథపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుంది. రఘునాథపల్లి మండలంలోని మంగళిబండతండా, ఇతర గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి ఎడమ కాలువకు భూసేకరణకు ఇబ్బందిగా మారడంతో జిల్లా



అధికారులతో పలుమార్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని మేకలగట్టు గ్రామపంచాయతీ శివారులోని కాలువ పనులకు రైతులతో మాట్లాడి ఒప్పించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబు, భూ ఎకరణ ప్రత్యేక అధికారి సుహాసిని, జనగామ ఆర్డీవోఖి కే గోపిరామ్. తహసిల్దార్ ఎండి మోసిన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఈ ఈ మంగి లాల్, డిఈ శ్రవణ్ కుమార్, ఏఈ సుకన్య, రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, కొంకీస్ ప్రకాష్‌రెడ్డి, బాల్రెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సురభి కళాకారులకు ఆర్థికసాయం అందచేత

జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో సురభి కళాకారులకు ఆర్థికంగా ఆదుకోవాలనే సన్మానాల కన్న సహాయం మిన్న అనే నినాదంతో దాతల నుండి సేకరించిన విరాళాలు 33వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మంగళవారం నెల్లుట్ల ఫౌండేషన్ నెల్లుట్ల రవీందర్ రావు నిర్వహణలో బాణాపురం హనుమాన్ వేడుకల మందిరం లో నిర్వహిస్తున్న సురభి పద్యనాటక ప్రదర్శిస్తున్న సందర్భంగా వేదికపై సురభి కళాకారులు కొండల్ రావుకు అందజేశారు.ఈ సందర్భంగా కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ మాట్లాడుతూ కళలు,కళారూపాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వం, ప్రజలపైన ఉందన్నారు. సురభి కళాకారుల పరిస్థితులు గమనించి ఐక్యవేదిక సోషల్ మీడియాలో పిలుపునిచ్చిన మేరకు కేవలం 8 గంటల వ్యవధిలో 44మంది దాతలు స్పందించారని, 33వేల రూపాయలు సేకరించి అందించామని తెలుపుతూ సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్న పరశురాములు,పెండెం సత్యనారాయణ, కవుల కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సొమనర్సింహచారి, లగిశెట్టి ప్రభాకర్, పానుగంటి రామమూర్తి,చిలువోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్, తొలుపునూరి రామచంద్రం,అయిలా వేదాంతచారి, త్రిపురారి పద్మ,కత్తుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడీ లపై నిఘా కరువు

*(పరకాల ప్రభాతవార్త)*

ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని రాజస్థాన్ మార్వాడీలు సామాన్య ప్రజల సొమ్ముతో ఆటలాడుతున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో డబ్బులు సరిపోక పోవడం తో తమకున్న బంగారు నగలు తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకుంటూ ఉన్నారు. మరికొందరు కొత్త నగలు చేయించుకోవడానికి రాజస్థాన్ మార్వాడిని ఆశ్రయిస్తూ వారి వద్ద నగలను తయారు చేసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా రాజస్థాన్ మార్వాడీలు పట్టణంలో దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని లావాదేవీలు జరుగుతూ వస్తూ తీరా డబ్బులు బంగారం జమ కాగానే బోర్డు తిప్పేస్తూ సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల కాలంలో రాజస్థాన్ నగల వ్యాపారులు ప్రజల నుంచి డబ్బులు బంగారం భారీగా సేకరించి,వారి సొంత రాష్ట్రానికి బంగారం,డబ్బుతో పరారయ్యారు.వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా డబ్బు నగదు ఇవ్వడానికి నాకు సమయం పడుతుందని సమాధానం ఇవ్వడంతో బాధితులు ఆందోళనలో గురయ్యారు.అంతేకాకుండా కొందరు రాజస్థాన్ మార్వాడీలు ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు కట్టకుండా డూప్లికేట్ బిల్లులను ప్రజలకు ఇస్తూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నారు. నగలు కొనుగోలు చేసిన వారికి జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వానికి జీఎస్టీ ఎగ్గొడుతున్నారు. కొందరు స్థానిక నాయకులు అండదండలతో రాజస్థాన్ మార్వాడీలు చెలరేగిపోతున్నారని స్థానికులు గుసగుసలాడుతున్నారు.ఇదే అదునుగా చూసి రాజస్థాన్ బంగారం కుదువ పెట్టుకొని అధిక వడ్డీలు వసూలు చేసి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. చేసిన అప్పులకు అధిక వడ్డీతో ఎక్కువ అవడంతో కుదవ పెట్టిన బంగారం వారే లాక్కోవడం తో ప్రజలు ఏమీ తోచని స్థితిలో ఉండిపోతున్నారు.పట్టణంలో సుమారు నాలుగు రాజస్థాన్ మార్వాడీల నగలు దుకాణాలను గత నాలుగు ఐదు సంవత్సరాల కింద ఏర్పాటు చేసి ప్రజలతో లావాదేవీలు జరుపుతున్నారు. ప్రజలు బంగారం తాకట్టు పెట్టి కొత్త నగలు చేసుకుంటూ వారిని నమ్ముతూ వస్తున్నారు. వారి బంగారం భద్రమే అని ఇటీవల జరుగుతున్న సంఘటన చూసి ప్రతి ఒక్కరు వారిని బంగారాన్ని విడిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బంగారంపై రుణాలు తీసుకోవడానికి సమయం పట్టడంతో రాజస్థాన్ మార్వాడీలను అమాయక ప్రజలు ఆశ్రయించి మోసపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి రాజస్థాన్ మార్వాడి నగల వ్యాపారస్తులపై నిఘా పెట్టి వారి బిల్లులను రిజిస్టర్లు పరిశీలించవలసిందిగా పలువురు ప్రజలు కోరుతున్నారు.

## 27న జరిగే సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయండి!!

### పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి

*పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)*



ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంతో జీవించారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొటొచ్చినట్లు కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత పథకాలు కాదని అవి ఉత్త పథకాలే అన్నారు. పట్టణం లోనే కాకుండా రాష్ట్రంలో కూడా ఎక్కడ చూసినా వరి పంటలు ఎండి పోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వము పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అది మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని మళ్లీ ఒకసారి బీఆర్ఎస్ పార్టీని ప్రజలుప్రభుత్వంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ మంజూరు చేసిన పథకాలను పేరు మార్చుకుంటూ వారి పేరు పెట్టుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వము పరకాలలో ఏమి కొత్తగా కట్టించారో చూపెట్టాలని అన్నారు.ఇప్పటికైనా అభివృద్ధిపై సంక్షేమంపై దృష్టి పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసపూరిత హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తలపెట్టనున్న వరంగల్ సిల్వర్ జూబ్లీ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చేసింది చెప్పేందుకే గావ్ చలో.. బస్తీ చలో!!

### ప్రతి గడపకు సంక్షేమాన్ని వివరిస్తాం!!

### ప్రజా ఆదరణ కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్!!

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్

*పరకాల ఏప్రిల్ 22 (ప్రభాత వార్త)*

పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి వివరించేందుకే గావ్ చలో.. బస్తీ చలో.. అనే కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ 21వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ అన్నారు. ప్రతి సంక్షేమ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే చేస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటుందని ఎవరు ఏం చేశారో ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా వివరించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద ఆధ్వర్యంలో పట్టణంలోని 21వ వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జయంత్ లాల్ పాదయాత్రగా వెళుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించే కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం, గ్యాస్ సబ్సిడీ పేదలకు అందించే మందులు ఇలా అన్నింటిలోనూ కేంద్రం మాట ఉందని అయితే ఇక్కడి ప్రభుత్వం ఉందని చెప్పుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. భారతదేశాన్ని ప్రపంచానికే పెద్దన్నగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు వేస్తున్న మోడీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కరోనా మహమ్మారితో అల్లాడుతూ ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని భయానక పరిస్థితుల్లోనూ ధైర్యంగా నిలబడి నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ అందజేసింది బిజెపి ప్రభుత్వం మాత్రమే అన్నారు. సన్నబియ్యం మేమే ఇస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ బియ్యం వాటాలో కేంద్రం సొమ్ము అవసరం లేదని చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ముక్త్ భారత్ సహకారం అయ్యే రోజులు మరి ఎంతో దూరంలో లేవని, దేశం మొత్తం కాషాయ రెపరెపలు ఖాయమన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల రాజవీరు ,బూత్ అధ్యక్షుడు మరాటి నర్సింగరావు, మెంతుల సురేష్, సూర రాజయ్యా, స్వామి, సీనియర్ నాయకుడు బండి సమ్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ విద్యార్థుల ప్రభంజనం

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 22 :*

ఈరోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండ విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి సత్తా చూపించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రెబ్బ శ్రీనివాసరావు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వివరాలు ఎంపీసీ గ్రూప్ లో వి.ప్రణవ్. 991/1000,,బి.పాల్. 984/1000,ఆర్.శివరామ్ 983/1000 బిపిసి గ్రూప్ లో ఓ. రాము 975/1099వై. బాలాత్రిపుర సుందరి 963/1000సి ఈ సి గ్రూప్ లో డి.చర్విత. 946/1000, కె. అమన్ సింగ్ 927/1000 అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో జె. సౌమ్యశ్రీ 465/470,డి.అభిజిత్. 464/470 సి ఈ సి గ్రూప్ లోటి.ఫాతిమా 478/500





## ప్రపంచ ధరిత్రి దినోత్సవం వేడుకలు

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 22 :*

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక, జనవిజ్ఞాన వేదికల ఆధ్వర్యంలో ఈరోజు హన్మకొండ జిల్లా లోని



దేవునూరు ఇనుపరాతి గట్టు అడవిలో నడక కొనసాగించి తదుపరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవునూరు లోని విధ్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాల వ్యతిరేక కరపత్రాలు ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు కె.పురుషోత్తం భూమిని పర్యావరణన్ని రక్షి ంచుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు మరియు పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జె వి వి బాధ్యులు టి.శ్రవణ్ కుమార్, వి.శ్రీనివాస్ ,టి.ప్రశాంత్యస్.కమలాకర స్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు అటవీశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## కేశవపూర్ అంగన్వాడి సెంటర్లో పోషన్ పక్వాడి ఏర్పాటు హాజరైన తల్లులు..గర్భవతులు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని కేశపూర్ అంగన్వాడి రెండవ సెంటర్లో ప్రీ స్కూల్ డే కార్యక్రమంలో భాగంగా జరిగింది. పోషన్ పక్వాడ్. ఏర్పాటు చేయడం జరిగిందని అంగన్వాడి టీచర్ ఈలుగాల వసంత అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ స్కూలుకు సంబంధించిన అంగన్వాడి సెంటర్లకు పిల్లలను అంగన్వాడి స్కూల్ లో పంపించాలని ఆరోగ్యకరమైన ఆహారం అంగన్వాడి సెంటర్లో లభిస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ



కార్యక్రమంలో తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు హాజరయ్యారు ప్రీ. స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం పై తల్లులకు బాలింతలకు వివరించడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుపర్వైసర్ ప్రసున, పిల్లల తల్లులు గర్భవతులు బాలింతల తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అద్యక్షులు ఇనుగాల శ్రీనివాస్, జెడ్పి హైస్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ జ్యోతి,రమ,శోభ తదితరులు పాల్గొన్నారు....

## ఎల్కతుర్తి కేజీబీవీ కళాశాలలో ర్యాంకుల పంట

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ కళాశాలలో ఇంటర్మీడియట్ లో మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు కళాశాల ప్రిన్సిపాల్ అనితాదేవి తెలిపిన వివారాల ప్రకారం. 2024 25 సిఇసి.9/9 ఎంహెచ్ డబ్ల్యూ18/18 ఎం పి హెచ్ డబ్ల్యు లో మేకల అఖిల 500/ 530. రెండవ సంవత్సరంలో సీఈసీ 90/రిజల్ట్ రాగ జంపాల కీర్తన . ఐశ్వర్య లు ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ అనిత దేవి తెలిపారు అత్యధికంగా మార్కులు సాధించిన అందుకు విద్యార్థినులను అధ్యాపకులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు...



## సమాజ వికాసానికి సామాజిక పరిశోధనలే మూలం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వారంరోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండవ రోజు జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రొఫెసర్. పింగళి నరసింహారావు మాట్లాడుతూ సమాజ వికాసానికి సామాజిక శాస్త్ర





పరిశోధనలే కీలకం అని తెలియజేస్తూ సామాజిక సమస్యలు అయినా మాదకద్రవ్యాలు సోషల్ మీడియా యువతపై ప్రభావం, జీవన సమతుల్యం, మానసిక ఆందోళన, వ్యవస్థ మనస్తత్వ శాస్త్రం మొదలగు సామాజిక అంశాలపై లోతైన పరిశోధన చేసి పరిశోధకులు వాటికి సరైన సానుకూల పరిష్కారం మార్గాలను అన్వేషించాలని తెలియజేశారు. మరో విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. గజ్జల రామేశ్వరం మాట్లాడుతూ పరిశోధనలో పరిశోధకులు టాపిక్ సెలక్షన్ చాలా ముఖ్యమని తమ పరిశోధనల ద్వారా సత్యాన్వేషణ, సమస్యలపై సానుకూల పరిష్కార మార్గాలను కనుగొని సమాజ ఉన్నతికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా.ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మను దగ్ధం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కృషిలో ఏళ్ల తరబడి యూనివర్స్ లలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అధ్యాపకుల పాత్ర చాలా కీలకమైనదని, వారి న్యాయమైన డిమాండ్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి తన హామీని నిలబెట్టుకోవాల్సిందేనని మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొ. సీతారాం నాయక్ గారు అన్నారు. కేయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేపట్టిన సమ్మె 4వరోజుకు చేరిన సందర్భంగా ఆయన తన మద్దతును సంఘీభావం తెలియజేసి మాట్లాడుతూ ఉన్నత విద్యలు అనేక సంవత్సరాలుగా విద్యార్హత గల గలిగిన కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ రిక్రూట్మెంట్ లేకపోవడం మూలంగా కాంట్రాక్టు వ్యవస్థలోనే మిగిలిపోయారని తక్షణమే వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ అకుట్ జనరల్ సెక్రటరీ ప్రొ.మామిడాల ఇస్తారి మాట్లాడుతూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో రెగ్యులరైజ్ చేస్తానని ప్రకటించింది కాబట్టి యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంప్లిమెంట్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్ సమంజసమేనని అన్నారు. కేయూ ఫార్మసీ విద్యార్థులు కాంట్రాక్ట్ అధ్యాపకులకు సంఘీభావం తెలియజేశారు. అనంతరం కేయూ రెండో గేటు వద్ద కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా.సంకినేని వెంకన్న, డా.సతీష్, డా.శ్రీధర్ కుమార్ లొద్,డా.సాదు రాజేష్, డా.జూల సత్య, డా.నిరంజన్, డా.చంద్రశేఖర్, డా.రఘు వర్ధన్ రెడ్డి, డా.ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ,డా.ఫిరోజ్, డా.నాగయ్య, డా.శ్రీనువాష్,డా. వెంకటేశ్వర్లు, సిద్ధార్థ, డా.వీణ,డా.శ్రీదేవి, డా.వినీత, డా.శ్రీలత,డా. కవిత, డా.స్వప్న, డా.రేఖ, డా. వీణ,డా. వాణిశ్రీ, డా.పరినఫాతిమా, డా.బ్లెస్సి ప్రియాంక, డా.సుజాత, డా.సునీత , డా.గడ్డం కృష్ణ, డా.బ్రహ్మం, డా.ప్రసాద్, డా.భాగ్య, డా.సుకన్య, డా. మధుకర్,డా. రాజు తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 28 నుంచి కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ మరియు ఆరవ సెమిస్టర్, డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ మరియు ఐదవ సెమిస్టర్ పరిక్షలు ఈనెల 28వ తేది నుంచి జరపటానికి నేడు యూనివర్సిటీ అధికారులు నిర్ణయం తిసుకునట్టు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, ఏప్రిల్ 21వ తేది నుంచి జరుగవలసి ఉండగా కొన్ని కళాశాలలు పరిక్షా ఫీజు లు, నామినల్ రోల్స్ పంపనందున పరిక్షలు వాయిదా వేసిన సంగతి తెలిసేందే. ప్రతి కాలేజీ తమ కళాశాల విద్యార్థుల పరీక్షా ఫీజు లు, నామినల్ రోల్స్ పరిక్షల విభాగం లో ఏప్రిల్ 25 లోగా సమర్పించాలని, ఫీజులు, నామినల్ రోల్స్ సమర్పించిన కళాశాల విద్యార్థుల కు మాత్రమే పరీక్షా నిర్వహిస్తామని తెలిపారు. సవరించిన పరిక్షా టైం టేబుల్ ఇతర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అన్నారు.

**– కేయూ పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా..:**

ఈనెల 26వ తేది నుంచి ప్రారంభం కావలసిన కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ ప్రొఫెషనల్ అండ్ నాన్ ప్రొఫెషనల్ (రెగ్యులర్) నాల్గవ సెమిస్టర్ పరీక్షలను జూన్ 6 వ తేదికి వాయిదా వేస్తూ నిర్ణయం తిసుకునట్టు రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేది నుంచి మే 31వ తేది వరకు సమ్మర్ హాలిడేస్ అని, ప్రయోగ పరిక్షలు ఈనెల23 వ తేది నుంచి 30వ తేది లోపుగా నిర్వహించాలని నిర్ణయం తిసుకునట్టు తెలిపారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ లో చూడవచ్చు అన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఏబీవీ కళాశాల విజయకేతనం

### - రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు

*జనగామ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ కళాశాల ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మూడవర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల డైరెక్టర్ సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం ఏబీవీ, శ్రీగాయత్రి




జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ మా కళాశలలోని విద్యార్థులు లక్షలు ఖర్చు చేయకుండానే ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా అసాధారణ ఫలితాలను సాధించారని తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో మినుముల సంజనారెడ్డి 466మార్కులతో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకును సాధించగా, రాధిక, కీర్తన, పావని, సాయినిఖిల్, భానుప్రసాద్లు 464మార్కులు సాధించినట్లు తెలియచేశారు. అదేవిధంగా బీపీసీ విభాగంలో భాను 432మార్కులు సాధించగా, సాయికృష్ణ, శ్వేత, అర్చన 429మార్కులు సాధించినట్లు, అలాగే సీఈసీ విభాగంలో టి.చరణ్ 478మార్కులు సాధించగా, అమ్జ 476మార్కులు సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో చంటి, శ్రీకాంత్ 492మార్కులు సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో జోమా అంజుమ్ 991మార్కులు సాధించగా, భవాని 986మార్కులు, వైష్ణవి, అనూష 985మార్కులు సాధించినట్లు తెలిపారు. బీపీసీ విభాగంలో సంజనా 989మార్కులు సాధించగా, అర్చన 985మార్కులు, రేతి 982మార్కలు సాధించినట్లు తెలియచేశారు. అలాగే హ్యుమానిటీస్ విభాగంలో మహేందర్ 977మార్కులు, లేఖన 901మార్కులతో ఉత్తమ ప్రతిభను సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాలకు కారకులైన తల్లిదండ్రులను, అధ్యాపకులను, విద్యార్థులను ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## భూ భారతి పై అవగాహన సదస్సు

*రఘునాథపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

ఈనెల 23బుధవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారత్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ ఎండీ మోసిన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డిఓ హాజరవుతారని, మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

## భూ భారతితో రైతులకు మేలు..

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*నర్మెట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతితో రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అన్నారు. మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు హాజరైన ఆయన పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు రెండంచల విధానంతో భూభారతిలో



పరిష్కారం చూపబడిందని, దరఖాస్తుల స్వీకరణకు ఏడాదికాలం వచ్చేయడానికి ఏప్రిల్ 14 వరకు ఉందని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. జిల్లాలో 50వేలకు పైగా సాదా బైనామాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేస్తామని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులను తిరిగి నియమించడం ద్వారా గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలనలు చేయడంతో పాటు అవసరమైన చోట తిరిగి సర్వేచేయించడం జరుగుతుందని, రికార్డు పరంగా హద్దులు నిర్ణయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్‌సింగ్, ఎస్‌డిసి సుహాసిని, ఆర్డీవో గోపిరామ్, తాసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి, ఎస్సై నైనాల నగేష్, ఏవో మనోహిత్ విక్రంరావు, డీటీలు కురికాల వేణు, ఫణి కిషోర్, సింగారం సాయిబాబా, ఏఈవోలు రైతులు సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులు

*బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :*

ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ రంగంలో విద్యార్థులు ప్రైవేటు విద్యార్థులకు తీసుపోని విధంగా ఉత్తమ ఫలితాలు సాధించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఉన్నత ప్రతిభతో మంచి మార్కులు సాధించారు. కస్తూర్బా పాఠశాలని ఇంటర్ ద్వితీయ సంవత్సరం 49విద్యార్థులకు గాను 46మంది పరీక్ష హాజరు కాగా 43మంది ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సర విద్యార్థులు 49మంది ఉండగా పెండ్లి మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 43మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపిహెచ్ డబ్ల్యు లో వెయ్యి మార్కులకు గాను 962మార్కులు సాధించి కే పావని మండల టాపర్ గా నిలిచింది అలాగే సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గాను 918మార్కులు సాధించి కే సరిత మండల స్థానంలో నిలిచింది అలాగే మొదటి సంవత్సరం ఎంపీ ఎస్ డబ్ల్యూ లో 500 మార్కులకు గాను 487మార్కులు సాధించింది, మొదటి సంవత్సరం సిఈసిలో 500మార్కులు గాను 430మార్కులు సాధించి మండల స్థాయిలో నిలిచింది. కస్తూరి బాలికల పాఠశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు 93శాతం మొదటి సంవత్సర విద్యార్థులు 90శాతం ఉన్నత ఫలితాలు సాధించి జనగాం జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచినందుకు కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ గీత విద్యార్థులు తల్లిదండ్రులు బచ్చన్నపేట పలువురు ప్రముఖులు విద్యార్థులను అభినందించారు.









